# TELUGUJYOTHI

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సారస్వత పత్రిక

A LITERARY MAGAZINE FROM THE TELUGU FINEARTS SOCIETY



మహాబలిపురం: కే. మురళి



దసరా కొలువు శుభాకాంక్షలతో





V. Kameswara Rao V.J.A. 11

మహాబలిపురం



దీపావళి : నవంబరు 8, '86 · పేజీ 17

సనత్ నగర్ సాంస్కృతిక కార్యక్రమం నవంబరు 2, '86 పేజీ 16

కుమారి అపర్ణ కొల్లి రంగప్రవేశం: change in directions. పేజీ 18

*****************************************************************************

TFAS
c/o Dr. R.K. JONNADA
77 Hillcrest Avenue
MORRISTOWN, NJ 07960

TO:

Non-Profit Org.
Bulk Rate
US Postage
PAID
Permit#55
SOMERSET, NJ

OCTOBER 1986

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వతపత్రిక

సంపుటి: 3 అక్టోబరు '86 సంచిక: 10

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**

( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )

77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1986–1988**

President
Dr. Rama K. Jonnada
(201)267–1764

Vice President
Mr. Ram Ammanamanchi
(718)565–7543

Secretary
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick NJ 08816
(201)821–4268

Treasurer
Ms. Nirmala Akkapeddi
(201)267–7424

Committee Chairpersons

Cultural
Mr. Chintalpati S. Sastri
(201)390–4037

Educational
Mr. Sankara Rao Polepalli
(201)445–3279

Literary & Public Relations
Dr. K. V. Rao
(718)886–4647

Philanthrophic
Ms. Mangala Gouri Manikonda
(201)297–7422

Social
Ms. Vijayalakshmi Chimmiri
(718)445–6098

*Editor*
Dr. Kidambi Raghunath
1 Woodlake Dr.
Piscataway, NJ 08854
(201)463-0876



We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.


ముఖచిత్రం:
దసరా కొలువు
– Collage –

__మా మాట__: హైదరాబాదులో ప్రసిద్ధి పొందిన సనత్‌నగర్ సాంస్కృతిక సంఘం వారు సెప్టెంబరు 6వ న్యూజెర్సీలో ప్రదర్శించిన అంశములు అద్భుతంగా ప్రన్నాయుని విచ్చేసిన కొద్దిమంది అన్నారు. ఇంతకాలానికి మంచి Professional troupe ద్వారా విన్న పద్యములు, హాస్య సంభాషణలు వినగలిగాము. కానీ Audience చాలా తక్కువ వుండడము శోచనీయమయిన విషయము. మళ్ళీ నవంబరు 2వ న్యూయార్కులో ప్రదర్శించనున్నారు. ఈసారైన ఎక్కువ సంఖ్యలో పాల్గొనగలరని ఆశిస్తున్నాము. కళాకారులను సన్మానించడము మన కళాసమితి ఉద్దేశాలలో ముఖ్యమయినది.

కుమారి శోభానటరాజన్ న్యూయార్కులో ఓ నెలపాటు విద్యార్థినులకు కూచిపూడి శిక్షణ ఇచ్చింది. ప్రతిసంవత్సరం ఇటువంటి నృత్యశిక్షణ ఒక ఆనవాయితీగా అమలుపరచవలెననుకొంటున్నాము. మీ అభిప్రాయమేమిటి?

మన తెలుగు కళాసమితి సభ్యత్వము ఎక్కువ కావాలి. ఇంతవరకూ చాలామందికి ఉచితంగా యీ తెలుగుజ్యోతిని పంపిస్తూ వచ్చాము. ప్రతి సంచికకూ కనీసం ఒక డాలరు ఖర్చవుతుంది. ఎక్కువ ద్రవ్యము చేరుతే ఎక్కువ పేజీలను ప్రచురించవచ్చు. మీ మీ స్నేహితులను ప్రోత్సహించి సభ్యత్వము స్వీకరించమనండి.

ఇంతే.

రామకృష్ణ జొన్నాద
(కే.ర.)

## విషయసూచిక .......... INDEX :


1. మా మాట ........ 2
2. ఉపాసకుడు ... కథ ... పైడిపాటి సుబ్బరామశాస్త్రి ........ 3
3. గోడ ... కథ .... కొచ్చెర్లకోట వెంకట సుబ్బారావు ........ 4,5
4. పాశుపతాస్త్రం .. భారత కథ ... ప్రయాగ రామకృష్ణ ........ 6
5. 20 Questions .. KV Rao ........ 7
6. తదనంతరం .. కథ ... కే. నిర్మలాదేవి ........ 8,9
7. దసరా ...... తిరుమల రామచంద్ర ........ 11
8. వాయిదాలవల .. కథ ... ఎ. సుబ్బులక్ష్మి ........ 12
9. Divine & Demonic Qualities .. Venkat Kanumalla .... 13
10. Calculation of the Day ... P.V. Rama Rao ........ 14
11. Vijayalakshmi Ramakrishnan ........ 15
12. సనత్‌నగర్ సాంస్కృతిక సంఘం ........ 16
13. దీపావళి కార్యక్రమం ........ 17
14. Correction .. Aparna Kolli ........ 18
15. గోచిపాతల వాడలో .. గేయం .. జీయస్స్ మురళి ........ 19
16. నిరాహారదీక్ష ... కథ ... షేక్ మౌలాలి ........ 20
17. Taxes .... Venkiah Dama ........ 21
18. చవకలో ఇల్లు ... కథ ... జీయస్స్ మురళి .... 22,23,24,25
19. సంకేతం .. శృంగార తరంగిణి ... మాడుగుల వృషశర్మ ........ 26
20. KV Rao - Jyothi Rao award ........ 27
21. కిటుకులు .... కథ ... బులుసు వేదప్రకాష్ ........ 28,29
22. స్వాగతగీతి ... గేయం .. పి.వి. సీతారామమూర్తి ........ 29
23. మాయావినోదం ... బి.వి. పట్టాభిరామ్ ........ 29
24. NJ Cartoons - Prized ........ 30
25. Answers 20 Questions ........ 31
26. Problem of the month ........ 31
27. వంశీ వార్తలు ........ 21
28. TANA NEWS ........ 30
29. New Sick Policy .... Sketch ........
30. MIDNIGHT VISITOR - KRISH CHANDURI ........ 10


— o 0 o —


1. Jewels India .. 3; 2. దామా వెంకయ్య ... 6; 4. Delhi Palace .. 7; 5. Ram Kolluri .. 9; 6. Thogaviswam .. 10; 7. ALi Enterprises, 10; 8. R.K. Video .... 11; 9. Paul Rajan ... 11; 10. Forth Marketing ... 12; 11. Radhika Nagubandi .... 13; 12. Dataguru ... 13; 14. Kamala Enterprises .... 14; 15. Bank of Baroda .... 15; 16. Sari Emporium ... 17; 17. State Bank of India ... 18; 19. N. Sethia ... 19; 20. Century 21 ... 20; 21. Prasad Gudavalli .... 20; 22. Shamiana ... 22; 23. Krishna Vempaty ... 22; 24. B&A Securities ... 23; 25. Coral & Jade Novelty 24; 26. Bank of India ... 25; 27. Skyline ... 26; 28. Lakshmi Palace .. 27; 29. Neetha Corals ... 27; 30. Flushing Carpet Center ... 29; 31. India Bazaar ... 30; 32. Air India .......... 32


PATRONIZE OUR ADVERTISERS


**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

## ఉపాసకుడు

లాయరు తిమ్మరాజుగారింట్లో నృసింహోపాసకుడు నవరాత్రి దీక్ష ప్రారంభించాడు. ఈ సంగతి మిగతా లాయర్లకు, డాక్టర్లకు విజయవాడలో తెలిసింది. వారంతా ఆయన ఇల్లు చుట్టుముట్టి తీర్థ, ప్రసాదాలు స్వీకరించడం ప్రారంభించారు. చివరి రోజున స్వామి వారు తన్నావేశిస్తారనీ, తాను పడిపోతాననీ, ఆ గదిలోకి ఒక్కొక్కరే వచ్చి తమ బాధలు చెప్పుకుంటే, నివారక మార్గాలు స్వామి వారే సెలవిస్తారనీ ఉపాసకుడు చెప్పాడు.

ఆవిధంగా జరిగిన ఏర్పాటులో, స్వామివారు, తన భక్తుడైన ఈ నృసింహోపాసకుడు జగ్గయ్యపేటలో



అంతా పూర్వజన్మ సుకృతం!

పూజలు నిర్వహిస్తాడనీ, మండలం రోజులు జరిగే ఆ పూజలు తమ గోత్ర నామాలతో చేయించుకుంటే బాధలు నివృత్తి అవుతవనీ చెప్పారు. ఆ గదిలోకి ఏకాంతంగా ఒక్కొక్కరే వెళ్ళి తమ బాధలను చెప్పుకున్నారు. అందరికీ, పూర్వజన్మలో పాములు మసకలాడుచున్నప్పుడు చూచిన దోషం కారణంగా బాధలు కలిగినవని చెప్పారు. ఈ రహస్యం రెండవ వారికి చెప్పితే తల బ్రద్దలయిపోతుందన్నారు.

ఉపాసకుడు పూనకం విడచిన తర్వాత స్వామివారు సెలవిచ్చినట్లుగా చేయవలసి ఉంటే ఒక్కొక్కరికి రెండు వందల కొబ్బరికాయల ఖర్చు అవుతుందనీ, అయితే దానిని ద్రవ్యరూపంగా ఇవ్వవచ్చునని చెప్పాడు. బాధితులందరూ ఉపాసకుడు ప్రయాణం కట్టేటప్పుడు తమ వంతు ద్రవ్యాన్ని సమర్పించుకున్నారు. ఆయన చిన్న కారెక్కి వెళ్ళిపోయాడు. "పాములు మసకలాడుతూ వుంటే చూశానట! ఎంత పాపం చేశాను!" అని ఒకాయన గొణుక్కుంటుంటే, ప్రక్క ఆయన విని "నీకూ అల్లాగే చెప్పాడూ?" అన్నాడు. చివరికి అందరికీ అలాగే చెప్పినట్లు తేలింది. ఎవరి తలా బద్దలు కాలేదని నిశ్చయించుకున్నారు. అందరూ కలిసి రెండు వేల రూపాయలు ముట్టచెప్పినందుకు మాత్రం తల బ్రద్దలు కొట్టుకున్నారు.

-పైడిపాటి సుబ్బరామ శాస్త్రి

YOUR MEMBERSHIP KEEPS TFAS & TELUGU JYOTHI ALIVE: JOIN AT ONCE!


Jewels India Inc.,
at SAM & RAJ
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372



The Trendsetters in diamond & gold Jewellery

24 KT. BANGLES
CHAINS & KARA BARS & COINS
22 KT. JEWELRY
CORAL, JADE, PEARLS, ETC.
Gold $20.00/oz. over the London Closing Rates

All merchandise sold will even be guaranteed & approved in India by
Jewels de paragon
BANGALORE-560 001.
In case of any problem, just tell us and we will make good your loss even after your return from India.

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523
MAIL ORDERS ACCEPTED

Tuesday Holiday

We Trust & Respect Your Word

Why Go Somewhere Else & Settle For Less?
BUY THE BEST

ఇంతకు ముందు ప్రకటించిన విధంగా ఈ బహుమతి పొందిన కథలపై "తెలుగు జీవిత విధానం – నే జూసిన వైవిధ్యం" అనే శీర్షికలో మీ అభిప్రాయములు తెలుపండి. ప్రతి ఆరు కథలు ప్రకటించిన తదుపరి మీ అభిప్రాయములు తెలుపండి. . . . . . . . . . . . . . . సంపాదకులు

(3వ కథ)

తెలుగుకళా సమితి (న్యూజెర్సీ) వారి 1986 మినీ కథల పోటీలో రు.250/-లు బహుమతి పొందిన కథ

# గోడ

కొచ్చర్లకోట వెంకట సుబ్బారావు

ఆ గోడ మా తాతలనాటిది. దాన్ని గోడ అనటం కంటే కోట గోడ అనడం సమంజసమేమో! దాని పునాదులు మద్రాసు ఎల్.ఐ.సి. బిల్డింగంత వుండచ్చేమో! నేనెప్పుడూ చూసే ప్రయత్నం చేయలేదు. ప్రహరీ గోడకైనంత ఖర్చు మా యిల్లు కట్టించటానికి కూడా అవలేదంటే అతిశయోక్తి కాదు. మా తాతగారు ముందు ప్రహరీ గోడ కట్టించి ఆ తర్వాత యిల్లు కట్టించాడు. జమిందారీ వంశం కదా! ఆ మాత్రం గోడైనా వుండక పోతే ఎలాని మా తాతగారు అలా చేశారని మా నాయనమ్మ మాకు చెబుతుండేది. అందుకే మా యింటి పేరులోనూ ఆ దర్పం వుంది.

దేశంలో దేనికి లోటున్నా లేకపోయినా పార్టీలకి లోటు లేదుగా! ఎలక్షన్లు వచ్చాయంటే ఇహ మాకు నిద్ర వుండదు. ఎవడు వచ్చి ఎప్పుడు తలుపు తడతాడో ఏ గుర్తుకు ఓటు వేయమంటాడో, వేయనంటే ఏం ప్రాణం మీదకు తెస్తాడోనని మాకు చచ్చేంత భయం. అందరికి 'అలానే' అని సర్ది పంపేస్తాం. గెల్చిన వాడికే ఓటు వేశామని వాళ్లతో వూరేగుతాం. అలా మరో ఐదు సంవత్సరాలు నిశ్చింతగా కాలం వెళ్ళబుచ్చుతాం.

అయితే మా గోడకు మాత్రం ఎప్పుడూ శాంతి వుండదు. అది ఓ తెరచిన దినపత్రిక. దేశం నలుమూలలా జరిగే అల్లర్లకి అది ప్రతిబింబం. మా గోడ కెక్కగలిగిన న్యూస్ అయిటం ప్రాముఖ్యాన్ని వహిస్తుంది. విద్యార్థుల విప్లవ గీతాలు, పార్టీల కక్షలూ కార్పణ్యాలు బెదిరింపులూ అన్నీ మా గోడ మీద చూడవచ్చు. అన్నిటినీ భరిస్తూ చరిత్రను జీర్ణింప చేసుకుని తరతరాలుగా ఆ గోడ నిలబడి వుంది.

ఈసారి మళ్ళీ ఎలక్షన్లు వచ్చాయి. కొత్త పార్టీలు పుట్టాయి. కుక్క గొడుగుల్లా అంటే కుక్కలకు కోపం రావచ్చు లేదా గొడుగులు సిగ్గుతో ముడుచుకు పోవచ్చు. ఈసారి రాష్ట్రమంతా వెలిశిన ఓ పార్టీ మా వూళ్లోను మాంచి ముమ్మురంగా ప్రచారం సాగిస్తోంది. యువ కిశోరాలు రంగంలోకి దిగాయి. ఎప్పుడు ఏ అఘాయిత్యం చేస్తారోనని వూళ్లో జనం హడలి చస్తున్నారు.

కొత్తగా అవతరించిన ఆ పార్టీ ఎ.జి.పి. అంటే ఆంధ్రా గొర్రెల పార్టీ. గొర్రె గుర్తు మీదుగా దేశంలో వెలసిన ఏకైక పార్టీ. దానికి చట్టపరంగా యింకా గుర్తింపు లేకపోయినప్పటికి అది రాష్ట్రంలో వున్న అన్ని స్థానాలకు పోటీ చేస్తోంది. రాష్ట్ర జనాభాలో చాలా మందికి ఈ గుర్తు ప్రాతినిధ్యం వహిస్తుందోనని అంచేత తమ పార్టీ తప్పక గెలుస్తుందని అప్పుడే వాళ్ల ప్రచారం ప్రారంభించారు. ఎ.జి.పి.కి. అనుబంధంగా తెలుగు యువ గొర్రెల సేన కూడా ఆవిర్భవించింది. ప్రచారం చేసే బాధ్యత ఈ సేనకే అప్పగించబడింది.

ఆ రోజు ఉదయం నేను మార్నింగ్ వాక్ కని ప్రహరీ గోడ గేటు దాటి బయటకు వచ్చాను. యువసేన లాఠీలతో నా ముందు నిలబడి వుంది. ఓటు అడగటానికి వచ్చారేమోనని అనుకున్నాను. అయినా ఓటు అడగటానికి లాఠీలు ఎందుకు తెస్తారు? అంతకన్నా మించిన పని వుండి వుంటుందని చూస్తూ అలానే నిలబడి పోయాను. నన్ను ఎక్కువ సస్పెన్సులో వుంచటం యిష్టం లేదన్నట్టు ఓ యువకుడు లాఠీని నేలకు తాటిస్తూ అడిగాడు–

"ఏమయ్యా! నీకు బుద్ధుందా?"

నేను ఆలోచన్లో పడ్డాను. ఇంతవరకు ఈ విషయమై నేను ఎన్నడూ ఆలోచించలేదు. ఇప్పుడు అకస్మాత్తుగా ఎలా సమాధానం చెప్పటం?

మళ్లీ అతడే అన్నాడు–"ఈ గోడ మేము రిజర్వు చేసుకున్నాం గదా! మా అపోజిషన్ పార్టీ వాడి చేత రాయించావేమిటి?"

అప్పుడు చూశాను మా గోడ వంక, తాటికాయంత అక్షరాలు ఉషఃకాంతుల్లో మెరిశి పోతున్నాయి. ఓ 'జలగ' గుర్తు రంగుల్లో వుంది. అప్పుడు నాకు అర్థమయింది. దేశ వ్యాప్తంగా గుర్తింపున్న పార్టీ వాళ్ళు గతరాత్రి మా గోడ మీద తమ ప్రచారానికి సంబంధించిన రాతలు రాశారని. "నీకు కళ్లు లేవా? గోడకు ఓ మూల 'ఆర్' అని రాసి దాని క్రింద ఎ.జి.పి. అని రాశాం. నువ్వు ఆ జలగ పార్టీ వాళ్లకు గోడ ఎందుకిచ్చావు? అంటూ ఆ కుర్రాళ్లు నన్ను గదమాయించారు.

"బాబూ! మీరు మా గోడను రిజర్వు చేసుకున్నట్టు నాకు తెలియదు. వాళ్ల ఆ రాతలు రాసినట్టూ తెలియదు. మీరు నన్ను అడిగి రిజర్వు చేసుకోనట్టు వాళ్ల నన్ను అడిగి రాయలేదు. రాజ్యమేలే పార్టీ ప్రతినిధులు మీరు. మమ్మల్ని ఎందుకు అడుగుతారు? ఇవన్నీ ఎప్పుడో జాతీయం చేయబడ్డాయి" ధైర్యం చేసి మనస్సులోని మాట అన్నాను.

"అయితే నీకు తెలియదంటావు. ఇదంతా ఆ అప్పోజిషను గాళ్లు చేసిందేనంటావు. సరే! ఆళ్ల సంగతి మేం చూసుకుంటాం. నువ్వెళ్లు" అంటూ నన్ను క్షమించి అప్పటికి వదిలి పెట్టారు.

తీరా నేను తిరిగివచ్చే వేళకు మా యింటి ముందు పెద్ద తిరునాళ్లలా వుంది. జలగ పార్టీ



పోయాను.

"చూడండి బాబూ! ఇది మా తాతగారు కట్టించిన గోడ. దీని మీద నాకు సర్వ హక్కులు వున్నాయంటే మీరు నమ్మాలి. లేదంటే ఆయన వీలునామా మీకు చూపిస్తా. నాకు తెలిసినంత వరకు ఇది మా భద్రత కోసం కట్టించింది. కానీ యిప్పుడు ఈ గోడ శాంతి భద్రతలకే ముప్పు తెచ్చేట్టు వుంది. అందుకే ఖర్చుకు కూడా వెరువ కుండా నేనే ఈ గోడ పడ గొట్టించా! తప్పయితే నన్ను క్షమించండి.

మరో విషయం. మీలో ఎవరికైనా ఈ గోడ చాలా అవసరం అనిపిస్తే మరల దీన్ని కట్టించ వచ్చు. నాకేమి అభ్యంతరం లేదు. కానీ మీ రెవ్వరూ అలా చెయ్యరని నా నమ్మకం. ఎంచేత

వాళ్లూ, యువ సేనా లాఠీలు పట్టుకొని ఎదరా బదరా నిలబడి బండబూతులు తిట్టుకుంటు న్నారు. ఆ రభస చూస్తే నాకు కాళ్లూ చేతులూ ఆడటం లేదు. ఒకరి అంతు మరొకరు చూస్తాం అంటూ బెదిరించుకుంటున్నారు.

"రేపు తెల్లవారేలోగా మీరు రాసినవి చెరిపి క్లీనుగా వుంచుతారా సరి! లేకుంటే రక్తం ప్రవహిస్తుంది" అంటూ యువసేన జలగ పార్టీ వాళ్లని బెదిరించింది. "గోడ నీ యబ్బ సొమ్ము కాదు రిజర్వు చేసుకోవటానికి. ఎవడు ముందు రాసుకుంటే వాడిదే! ఈ రాతల్ని చెరపటం ఆ బ్రహ్మతరం కూడా కాదు. దమ్ముంటే రేపు యింకా యింత జనాన్ని తెచ్చుకో! తేల్చు కుందాం" అంటూ జలగ పార్టీ వాళ్లు ప్రతిఘ టించారు.

కొంచెం సేపు యిలానే వాదులాడుకొని రక్తపాతాన్ని రేపటికి వాయిదా వేసి బలాన్ని పెంచుకునేందుకు ఆ నాటికి యుద్ధ విరమణ చేశారు. నాకు ఏమి చెయ్యాలో పాలు పోవటం లేదు.

తెల్లవారక ముందే మళ్లీ యిరు పక్షాల వాళ్లు వచ్చారు. ఈ సారి జనం మరింత వున్నారు. కానీ అందరు నిశ్శబ్దంగా నిశ్చేష్టులై వున్నారు. నిద్రపోతున్న నన్ను తలుపు తట్టి మరీ లేపారు. వాళ్లు కోరస్‌గా అడిగిన ఒకే ఒక ప్రశ్న "గోడ ఏమైందీ?" అని

నేను క్షణం సేపు మౌనంగా వుండి

నంటే పోయిన ఎలక్షన్లకు రాసిన రాతలు సంవత్సరం గడిచినా మీరు చెరపలేదు కాబట్టి. పండక్కి మేం సున్నాలు కొట్టించేంత వరకు అవి అలానే వున్నాయి. మరోసారి వేడుకుంటు న్నాను. మా గోడ కారణంగా యిక్కడ రక్తపాతం జరక్కూడదు."

అందరూ ఒకరి మొహాలు మరొకరు చూసుకున్నారు. ఏమనుకున్నారో ఏమో ఎక్కడ వాళ్లు అక్కడకు వెళ్లిపోయారు. నాకు మాత్రం గోడ వుండటం కంటే లేకుంటేనే రక్షణ ఎక్కువగా వుందనిపించింది.






ఇంతవరకు ప్రచురించిన కథలు:
జూలైలో: 1: జ్ఞానం
ఆగష్టులో: 2: ఇగిరిపోని గంధం
అక్టోబరులో: 3: గోడ
4: తదనంతరం
5: కిటుకు

నవంబరులో వస్తాయి:
6. తెలుగుబస్సు
7. శాంతివేసిన సూటిప్రశ్న

# పాశుపతాస్త్రం

వ్యాసులవారి సలహా ప్రకారం కొత్త అస్త్రాలు సాధించడానికి దేవతల నుంచి వరం పొందడానికి అర్జునుడు హిమవత్ పర్వతాలకు పోయి తపస్సు చేయాలనుకున్నాడు. అన్నదమ్ముల వద్ద సెలవు తీసుకుని, పాంచాలితో చెప్పడానికి వెళ్ళాడు. ఆమె అతడ్ని చూసి 'ధనుంజయా మా సుఖ దుఃఖాలూ, మా బ్రతుకులూ, మా అందరి మానావమానాలూ, ఐశ్వర్య సంపదలూ అన్నీ నీ మీద ఆధారపడి వున్నాయి. విజయుడవై, దివ్య అస్త్రాలతో త్వరగా తిరిగిరా' అని శుభాకాంక్షలు చెప్పింది.




అస్త్రాల కోసం బయలుదేరిన అర్జునుడు ఎన్నో అడవులూ, కొండలూ దాటి చివరకు ఇంద్రకీల పర్వతం చేరుకున్నాడు. అక్కడ అతనికి ఒక వృద్ధ బ్రాహ్మణుడు కనిపించాడు. 'నాయనా! విల్లూ, బాణాలూ కత్తీ కటార్లూ పెట్టుకుని వున్నావు. ఎవరు నీవు? ఇక్కడ అస్త్రాలతో పనేమీ లేదే! కోపతాపాలూ, రాగ ద్వేషాలూ వదిలిపెట్టి నిర్మలంగా ముక్కు మూసుకుని తపస్సు చేసుకునే ఈ తావున ఈ క్షత్రియవేషం ఎందుకు?' అంటూ ఆ వృద్ధుడు అర్జునుడితో ఎంతో ఆప్యాయంగా మాట్లాడాడు. కొంతసేపటికి తన నిజ స్వరూపం బయటపెట్టి, తాను ఇంద్రుడనని చెప్పాడు. 'నా కుమారుడవైన నిన్ను చూసిపోదామని స్వర్గం నుండి వచ్చాను' అన్నాడు. అప్పుడు అర్జునుడు 'నాకు దివ్యాస్త్రాలు కావాలి. అవి నాకు ఇప్పించండి అని దేవేంద్రుణ్ణి అడిగాడు.

'కుమారా! అస్త్రాల వల్ల ఏం ప్రయోజనం? ఉత్తమలోకాలు కోరుకో ఇస్తాను' అన్నాడు ఇంద్రుడు.

'దేవరాజా! నాకు ఉత్తమ లోకాలూ, భోగ భాగ్యాలూ అక్కర్లేదు. నా భార్య ద్రౌపదినీ, నా అన్నదమ్ముల్నే నట్టడవిలో విడిచిపెట్టి వచ్చాను. నాకిప్పుడు కావలసిందల్లా అస్త్రాలే, అని ఖచ్చితంగా చెప్పాడు అర్జునుడు. 'ముక్కంటి దేవరను గూర్చి తపస్సు చేస్తే ఆయన వర ప్రసాదం వల్ల దివ్యాస్త్రాలు పొందగలవు. అలా చెయ్యి' అని చెప్పి వేయికన్నుల వేల్పు మాయమైపోయాడు. ఆ తరువాత అర్జునుడు హిమవత్పర్వతానికి వెళ్ళి పరమశివుణ్ణి గూర్చి చాలాకాలం కఠోరమైన తపస్సు చేశాడు.

**వయ్యాగా రామకృష్ణ**

ఒక రోజు పరమేశ్వరుడు పార్వతీదేవితో సహా అర్జునుడు తపస్సు చేస్తున్న ప్రాంతానికి వేటగాడి వేషంలో వచ్చాడు. ఆ సమయంలో ఒక అడవి పంది అర్జునుడి మీదకి దూక వచ్చింది. అప్పుడు ఆ పంది మీద పినాకంతో శివుడూ, గాండీవంతో అర్జునుడూ ఒకేసారి బాణాలు వేశారు. 'నీ వెవరవు? ఆడపిల్లతో ఈ అడవిలో ఎందుకు తిరుగుతున్నావు? నేను గురి పెట్టిన పందిని నువ్వెందుకు కొట్టావు?' అని అర్జునుడు శివుణ్ణి కోపంగా అడిగాడు.

'ఈ అడవి మాది. ఈ జంతువులు మావి. మేము తిరగక నువ్వు తిరుగుతావా? అసలు నీవెవరు? నువ్వెందుకొచ్చావు ఇక్కడకి? చెప్పు ముందు' అని శంకరుడు ఎదిరించి అడిగాడు. 'ఈ పందిని నేను కొట్టాను. అది నీకు కావాలంటే నాతో యుద్ధం చెయ్యి' అన్నాడు ముక్కంటి

ఆ మాటలకు అర్జునుడికి కోపం వచ్చింది. పరుగున బాణం తీసి వేశాడు. కాని అది అతడి మీదపడినట్లే పడి పస ఉడిగి కిందపడిపోయింది. అర్జునుడికి మరీ కోపం వచ్చింది. వెంట వెంటనే వందల కొద్దీ బాణాలు విడిచాడు. అన్నింటినీ పరమశివుడు ప్రసన్నవదనంతో ఎదుర్కొన్నాడు. అర్జునుడి అంబుల పొదిలోని అంబులన్నీ అయిపోయాయి. అప్పుడు విల్లు త్రిప్పి దాని కొనతో ఆ వేటగాణ్ణి కొట్టబోయాడు. దానికి కూడా ఆ వేటగాడు చలించలేదు. అనాయాసంగా విల్లు లాక్కుని పెద్దగా నవ్వాడు. అర్జునుడికి సిగ్గు వేసింది. సరసర కత్తి దూసి యుద్ధానికి సిద్ధపడ్డాడు. ఆ ఖడ్గం కూడా ఆదిశంకరుడి తలకు తగిలి తునా తునకలై పోయింది. తరువాత రాళ్ళూ రప్పలూ తీసుకుని తలపడ్డాడు. అవీ పిండి అయిపోయాయి. చివరకు ముష్టి యుద్ధానికి దిగాడు. అందులోనూ ఓడి పోయాడు. ఇక అర్జునుడికి ఏం చెయ్యడానికీ తోచలేదు. శివుణ్ణి ధ్యానించాడు. ఆ ధ్యానంతో అతడికి జ్ఞానోదయమైంది. ఆ వేటగాడెవరో తెలిసిపోయింది. పరమశివుడి పాదాల మీద పడ్డాడు. శివుడు నవ్వుతూ తాను లాక్కున్న గాండీవాన్నీ, తక్కిన ఆయుధాలనూ తిరిగి అర్జునుడికి ఇచ్చేశాడు. పాశుపతాస్త్రాన్నీ ఇంకా అనేక వరాలనూ ఇచ్చి దీవించాడు.

ముష్టి యుద్ధంలో ముక్కంటి స్పర్శ తగిలిన కారణం చేత అర్జునుడి శరీరం నూరు రెట్లు ఎక్కువ తేజస్సుతో ప్రకాశించింది.




**Dama Venkaiah**
**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**
**718/762-7173**

Satisfied with your IRA Return?
NML ONE FUND a mixture of Stocks, Bonds and Money Market portfolios earned 22.5% in 1985, 69.4% in 4 years.

When is your C.D. maturing next?

Instead of renewing at 7 to 10% Taxable Interest consider NML Single Premium Taxdeferred Annuity and earn over 10%. Invest 10,000 today and get over

| | | |
|---|---|---|
| 15300 | in 5 | years |
| 25400 | 10 | years |
| 42000 | 15 | years |
| 69100 | 20 | years |

1) Your money available to you anytime tax free
2) Bonus Life Insurance between 60,000 and 150,000.

**Northwestern Mutual Life**
**The Quiet Company**

xxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxx
I R A, KEOUGH, and Deffered Annuities
Deductable Business Expense policies
Personal Disability Income Insurance
Life Insurance paid up in 6 to 9 years
Corporate/Partnership Pension plans
Corporate/Partnership Buy-Sell plans
xxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxx

YOUTH FORUM

DR. K. V. RAO, FLUSHING,NY

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this foru, every month 20 interesting questions will be asked and the answers are provided elsewhere in this issue. This month we will talk about cities/towns of U.S.A.

1. Name the city/town which is the geometrical center of North America?
2. Name the city/town which is the geometrical center of continental USA.?
3. Which city/town insists on a leash on snakes?
4. Name the mid-atlantic city which produces more chemicals than any other city in U.S.
5. Which city has produced more steel during WWII than Germany and Japan combined?
6. Which city produces more cigars in continental USA?
7. Which city/town is known as the 'energy capital' of the world?
8. Which city/town has the longest 'city block'?
9. Name the most populous cities in Minnesota State in descending order.
10. Which city hosted both summer olympics and world's fair in the same year?
11. Among the heavily populated cities of USA, which has the highest seasonal extremities of temperature?
12. Which city manufactures all the necessary dyes for use in coins?
13. Between which cities do most Americans fly?
14. Name the two 'latest' cities which have got operational subways?
15. Which state capital is closest to Philadelphia?
16. Where is the 'Aviation Hall of Fame' located?
17. You know where "Hell's Half Acre' is. Where is Hell's Kitchen?
18. An interesting soap opera takes place mostly in a city in midwest, which is one mile above ground level. Which is the City?
19. Name the largest US city ever to default in its financial obligations?
20. Which is the 'Spinach CApital' of the world?

(Answers on Page No.31 )

**With Best Compliments From**

"NAMASTE" WELCOME TO

DELHI PALACE
INDIAN CUISINE

When you are shopping at 74th. Street (Jackson Heights) Shopping Center Please visit our CUISINE for delicious hot/cold food.

37-33 74 STREET, JACKSON HEIGHTS, NEWYORK-11372 TELE:- (718)507-0666

**LUNCH DINNER CATERING TAKE OUT ORDERS**
**BIRTHDAY PARTIES BUSINESS LUNCHEONS**

**Special Luncheon Mon - Fri : 12 - 4 p.m.**

**VEGETARIAN THALI - $ 3.75**
**NON-VEGETARIAN THALI - $ 4.25**
**SOUTH INDIAN THALI - $ 4.75**
**TANDOORI MIXED GRILL - $ 5.25**

WEEKEND LUNCH MENU
**Weekend Special SAT & SUN : 1 - 4 p.m.**

*1.SOUTH INDIAN SPECIAL*
*Choice of any Appetizers, Dosa/Uthappam,sambar,chutney* $ 5.75

*2.VEGETARIAN THALI*
*Choice of Alu Cholay/Mixed Vegetables Alu mutter,Masala,Dal Raita,Rice Pulao/Roti,Pickles,Papad* $ 4.75

*3.NON-VEGETARIAN THALI*
*Choice of Lamb/Chicken/Beef Curry, Mixed Vegetables,Raita, Rice/Chapathi/Poori,Pickles, and Papad.* $ 5.75

*4.TANDOORI MIXED GRILL*
*Tandoori Chicken,Chicken Tikka, Sheekh Kabab,Dal, and Chapathi/Poori.* $ 6.75

*These prices for carry out orders only: Full catering service available for slightly more.*

Newsday eats
"Lovingly prepared Indian food"
—Sylvia Carter/July 20, 1983

తెలుగుకళా సమితి (న్యూజెర్సీ) వారి 1986 మినీ కథల పోటీలో రు.250/-లు బహుమతి పొందిన కథ (4వకథ)

# తదనంతరం

డా॥ కె. నిర్మలాదేవి

ప్లీడరుగారింట్లో ఆ సంఘటన జరిగి 'కథ అడ్డం తిరిగిన' తర్వాత ఓ యిరవై ఏళ్ళు గడిచాయి...!

ఓ ముసలావిడ... జుట్టు నెరిసింది... తెల్లచీరె తలమీదకు వేసుకుంది. పొడవు చేతుల జాకెట్... అదీ తెలుపే... చేతిలో నల్ల అట్ట, రెక్సిన్ కవరు పుస్తకం, ఎల్లమ్మతోట దగ్గర బస్సు దిగి, స్కూలు ప్రక్క చర్చికేసి నడుస్తోంది...!

అటు కోర్టువైపు నుండి నడిచొస్తున్న మనిషి.. వయస్సు నాలుగో పడిలో పడివుంటుంది. చెవిలో పువ్వు.. నుదుటను తిలకం బొట్టు.. చంకలో మడిచిన గొడుగు.. చొక్కా పంచెలో వేసి తోలు 'బెల్టు' పెట్టాడు. చిన్న గిరజాలు. బఠాణీలు వూదుకుని నోట్లో విసురు కుంటున్నాడు.. ఎదురుగా వచ్చిన తెల్లచీరె మనిషిని తీక్షణంగా చూసి, ఆగిపోయాడు..! ఆవిడ కూడా ఎక్కడో చూసినట్లుందని ఒక్క క్షణం తేరిపారచూసింది.

'తమరిది విజీనగరం కదూ' అన్నాడతను.

''అవును బాబూ.. మీరెవరో పోల్చుకోలేదు..' అంది ఆవిడ చిరునవ్వుతో.

'నేనక్కా వెంకటేశాన్ని. మీరు మధురవాణి కదూ..'

'అవును బాబూ.. ఏ వెంకటేశమో గుర్తు రావడంలేదు నాయనా..'

'విజీనగరంలో గిరీశంగారి దగ్గర చదూకొనే వాణ్ణి. గురూగారు పంపితే తమరింటికి కబుర్లు తెచ్చేవాణ్ణి..'

'ఆ వెంకటేశానివా.. ఎంతవాడివయ్యావు నాయనా.. పోల్చుకోలేకపోయాను.. ప్రభువు దయవల్ల ఇన్నాళ్ళకు కనిపించావు. బావున్నావా తండ్రీ.. ఏం చేస్తున్నావ్... పిల్లలా'

'బావున్నానక్కా.. ప్లీడరీ గుమాస్తా చేస్తున్నాను.. ముగ్గురు ఆడపిల్లలు. అన్నట్లక్కా మా ప్లీడరుగారు ఎవరనుకున్నావ్.. గురూగారూ, బుచ్చక్కా ఉడాయించబోయినప్పుడు తీర్పు చెప్పారే.. సౌజన్యారావుగారని.. ఆయన సబ్ జడ్జీ చేసి కాలం చేసారక్కా. వారబ్బాయి దగ్గరే నేను గుమాస్తా. చాలా మంచివారు.'

'అవును నాయనా. నాకూ గిరీశంగారికీ జ్ఞానోదయం చేసిందాయనే. ప్రభువు ఆయనాత్మకు శాంతి కల్గిస్తాడు.'

'మతం పుచ్చుకున్నావా అక్కా!'

'అవున్నాయనా..అనాధ శరణాలయంలో దీనులకు 'వాక్యం' చెప్పకుని ఆయన సేవలో కాలం వెళ్ళబుచ్చుతున్నాను. గిరీశంగారు కూడా ఆయన సేవలోనే వుండివుంటారు..'

'లేదక్కా! గురూగారు ఈ ఊళ్ళోనే వున్నారు.'

'ఈ ఊళ్ళోనా. బావున్నారా?'

'ఏం బావులే మధురక్కా. బుచ్చికి వ్యూష్ణమొచ్చి చచ్చిపోయిందని తెలిసి ఆయన తల్లడిల్లిపోయి మంచాన పడ్డారటక్కా. ఆనక పక్షవాత మొచ్చింది. కాలూ, చెయ్యి పడిపోయింది. రక్తపోటూ, మధుమేహమూ ప్రకోపించాయష... నాటు వైద్యం గుణం సూయించకపోతే ఎవరో దొరల ఆసుపత్రిలో చేర్చారు. ఏణ్ణర్థం నుంచి విశాఖపట్నంలోనే తీసుకుంటున్నారు.'

'అయ్యో... అలాగా. దైవ కృపవల్ల ఆయన కోలుకుంటారు.

'నీ పేరు అనేకమార్లు కలవరించారక్కా. ఒక్కమారొచ్చి చూడక్కా.'

'తప్పకుండా నాయనా. రేపు సాయంత్రం వెళ్దాం. ఆయన కోసం ప్రార్థనలు చేయిస్తాను.'

'అన్నట్లక్కా మా నాయన అగ్నిహోత్రావధాన్లు కాలం చేసారు తెల్సా? ఆ తర్వాతే నాకు పెళ్ళయింది. కన్యాశుల్కం పుచ్చుకోలేదక్కా వాళ్ళు. మా ప్లీడరుగారే చేయించారు. అన్నట్లక్కా విజీనగరంలో ఓ కవీశ్వరుడుగారు గిరీశం గారి కథను నాటకం వ్రాసి వూరూరా వేయిస్తున్నారటక్కా!'

'అల్లాగా. ఆయన కథ నల్గురూ విని తరించవలసిందే. ఆయన దేవుని బిడ్డ. ఉత్తములు.'

'మొదట్లో నీ పాత్ర వద్దనుకున్నారట. ఆనక నీ పాత్రే గొప్పగా వ్రాసారట. నేనూ వున్నానటందులో. రామప్ప పంతులు దొంగ ముండాకొడుకని వ్రాసేరట.'

'అతనంతటివాడే, దుర్మార్గుడు!'

'అతన్నెవరో కత్తితో పొడిచి చంపేశారక్కా! కేసు మా ప్లీడరుగారే వాదించారు.'

'దుర్మార్గుల్ని ప్రభువు శిక్షిస్తాడు.'

'రేపు రా అక్కా. దొరల ఆసుపత్రి, పేదల వార్డు, అరవయ్యో బెడ్డు. పక్షవాతం గిరీశం గారంటే నర్సమ్మ చూపిస్తుంది. నేనక్కడే వుంటాను.'

** ** **

మరు రోజు... వెంకటేశం... ఆసుపత్రిలో..

'గురువుగారూ. గురువుగారూ.. కాలు ఇలా కూడదీసుకుని ఇటు తిరగండి. ఒక్కసారి ఎవరొచ్చారో పోల్చుకోండి..'

మధురవాణి చీరె చెంగుతో కళ్ళొత్తుకుంటోంది.

'ఎవరూ? కొత్త నర్సమ్మా. ఈవిడైనా వో 'సిగార్' ముక్క కాల్చుకోనిస్తుందటనా. ఈ సిస్టర్స్ డెవిల్స్‌య్. బ్రతికుండగానే నన్ను చంపేస్తున్నారు.'

'నర్సు కాదండీ. మధురవాణి అక్కాయ్. మన మధురవాణి అక్కే. ఒక్కసారి తిలకించండి.'

'ఎవరూ? మధురమే. నా మధురమే... ఎన్నాళ్ళకు.. ఎన్నేళ్ళకు. బ్రతికే వున్నావా మధురం. ఈ 'రెచెడ్ ఫెలో' గిరీశంగాణ్ణి చూడాలని వచ్చావా.'

'బ్రతికే వున్నానండీ.. మిమ్మల్నీ స్థితిలో చూడ్డానికి ప్రభువు బ్రతికే వుంచాడు. మీ వంట్లో ఎలా వున్నాది?'

'నీవొచ్చావు గదా. అంతా బాగయిపోతుంది. ఒకప్పుడు 'పరుగు పందెం' గోల్డు మెడల్ కొట్టేనని చెప్పా కదా. ఇప్పుడే కాలూ, చెయ్యీ నా అకార్యాలకు రోసి నాన్-కోపరేట్ చేస్తున్నాయి.'

'గురూగారూ. అక్క మతం పుచ్చుకుందిష. ప్రభువు దీవెన తెచ్చింది.'

'ఈ గాడ్స్‌మీద నమ్మకం లేదోయ్. మిస్చువస్ ఫెలోస్. నన్ను కట్టి కుదుపుతున్నారు. మధురం వచ్చింది. చూశాను. హాయిగా చచ్చిపోతాను. ఎటూ మన 'ఎకౌంట్'లో పాపం బొంకులదిబ్బగా ఎదిగే వుంటుంది. మళ్ళీ 'మేన్'గా ఈ విశాఖపట్నంలోనే పుడతానోయ్. మా మధురం కోసమన్నా పుడతానోయ్.'

'అక్క ఇక్కడే పుదుతుందో లేదో..' వెంకటేశం!

'మా మతంలో పునర్జన్మ లేదు. మీ ఆత్మకు శాంతి కలుగుతుంది.'

'శాంతి లేదు మధురం. ఈ నర్సమ్మలు ఒక్కరోజున చంపేయకుండా ముక్క ముక్కలుగా ప్రాణం తీస్తున్నారు. ఈ సూది మందులు నరకం నుండి ఇంపోర్టు అయ్యాయని నమ్మకం. అన్నట్లు మధురం. నాకే మందూ వద్దు. నీ చల్లని చెయ్యి నా నుదుట మీద ఒక్కసారి వుంచు. అన్నీ తగ్గిపోతాయ్.'

'రోజూ నర్సమ్మ వూష్ణం చూస్తుంది కదా' వెంకటేశం!

'నర్సమ్మ చేయి వేస్తే ఎలిఫెంట్ కాలు పెట్టినట్లుంటుంది. మా మధురం శీతల హస్తంతో పునీతుణ్ణవుతాను. మధురం, నాయందు కరుణించి..'

మధురవాణి తన చేతిని గిరీశం నుదుటిమీద వేస్తుంది.

వెంకటేశం..

'ఆహా అపూర్వమైన సన్నివేశం. కవీశ్వరులు గారు ఇప్పుడుంటే నాటకాన్ని ఈ సంఘటనతో ముగించి వుందురు. ప్లీడరు గుమాస్తా ముండా కొడుకుని. ఆ అదృష్టం నాకు కలిగింది. కన్యాశుల్కం వెళ్ళిపోయినా, కాలం కదిలిపోయినా, మా గురువుగారి కథకు ఇదే అద్భుతమైన చివరి అంకం. మధురక్క కటాక్ష వీక్షణమే అందుకు మనోహరమైన ముగింపు.'

గిరీశం ప్రాణవాయువులు తమ కర్తవ్యం ముగిసినట్లుగా భౌతిక శరీరం నుండి తప్పుకున్నాయి!! ●



"బాబు చూడండి! అచ్చు నా పోలికే" అంటూ 'ముద్దులు పోయింది భార్యామణి.
"అవును! కంఠ ఊడొచ్చేటట్లు గిల్లుతాడు. కరుస్తాడు వెధవ" ముచ్చటపడ్డాడు భర్త.

అతను: జెప్పూర్ దేశంలోని గోడలు ఒకచోట రక్తపు చారలతో నిండి వున్నాయట. అదేనా ఈ ఫోటో__
రెండవవాడు: కాదు. మా ఇంట్లో నల్లులను గోడలమీద చంపినప్పుడు తీసినది.


INVESTING IN STOCKS, BONDS & TAX SHELTERS

# RAM KOLLURI

## CERTIFIED FINANCIAL PLANNER

**CAN HELP YOU TO CONSTRUCT AND MANAGE AN INVESTMENT PORTFOLIO TO SUIT YOUR FINANCIAL OBJECTIVES.**

PLEASE CALL (609) 683-4488

KOLLURI FINANCIAL CONSULTANTS, INC.
234 NASSAU STREET, PRINCETON, NJ 08542.

**A Midnight Visitor by Krishi Chanduri**
**2nd Prize - Grade 2 - Mineola**

One night I heard something. It sounded like footsteps walking into my room. There in the center of my room was a ghost. It was the ghost of George Washington.

"I am the ghost of George Washington," he said.

"Was it hard fighting those soldiers,?" I asked.

"No it wasn't," he said.

"How was it in those days?"

"Fine."

"What grades did you get?"

He told me he got good grades. I asked him how he liked being President.

"I liked it very much," he said.

"What did you do for a living?"

"Planting."

"What did you do for fun?" I asked.

"I climbed trees," he told me. Then he said goodbye and left.

*Krish Chanduri (Son of CSC Murali & Dr. Swarna Chanduri) won 2nd prize in The story competition held by East Meadow Penny Saver Newspaper on 12/28/88. Congratulations Krish*

---


Live the good life.

**THE EQUITABLE**
Financial Services

The Equitable Life Assurance Society of the United States, N.Y., N.Y.

THOGA VISWAM

(201) 549-7575
(201) 499-9825

Low cost TERM-LIFE insurance designed to fit for the needs of your family.

PREFERRED ANNUAL PREMIUM FOR $200,000

| | Age30 | Age40 | Age50 | Age60 |
|---|---|---|---|---|
| MALE | $242 | $286 | $653 | $1470 |
| FEMALE | $221 | $259 | $604 | $1227 |

Discount at $500,000 and $1,000,000

Please contact me also regarding:-

Universal life, Whole life and Single premium policies. IRA, KEOGH, SUPER IRA New DISABILITY INCOME and HEALTH Insurance.

MY INTEREST IS IN YOU AND YOUR WELFARE.


**దసరా**: (ఈ ఏడాది అక్టోబరు 3 నుండి 12వ తేదీ వరకు)

ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు జరుపు ఈ ఉత్సవమును నవరాత్రోత్సవమంటారు. కొన్ని చోట్ల బొమ్మలు పెట్టి పదిమందిని పిలిచి పేరంటము చేయుట ఆచారం. ఆంధ్రప్రదేశ్‌లో పిల్లలకు స్కూళ్ళు మూస్తారు ఈ పదిరోజులూనూ. పల్లెటూళ్ళలో వివిధ వేషములు వేసుకుని ప్రతి ఇంటా నాటకము ఆడడం ఒక సరదా. షష్ఠి నాడు సరస్వతీ పూజ, అష్టమి నాడు దుర్గపూజ, నవమి నాడు లక్ష్మీ పూజ సలుపుతారు.

— మిగతా 11వ పేజీలో


718-899-5959 OPEN SEVEN DAYS A WEEK

**ALI ENTERPRISES**

**AUDIO VIDEO OUTLET, INC.**

**73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372**

**TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)**

**RETAIL . WHOLESALE . EXPORT**

**MAIL ORDERS EXECUTED PROMPTLY**

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

దసరా 4వ పేజీ తరువాయి

## విజయ దశమి — శ్రీ తిరుమల రామచంద్ర

నవరాత్రోత్సవం తర్వాత ఆశ్వయుజ శుద్ధ దశమినాడు జరిపే పండుగ విజయ దశమి. దీనిని దసరాఅనీ, దశరాఅనీ వ్యవహరిస్తారు. దీని అర్థం పదవరోజు. ఇది శరన్నవరాత్రికి మకుటాయమానమయినది.

దీనిని విజయదశమి అనడానికి కారణాలు పురాణాలలోనూ, వ్రతగ్రంథాలలోనూ పలువిధాలుగా ఉన్నవి. రాముడు రావణుని వధించినందుకు సంతోషించిన దేవతలు దేవిని ఈనాడు పూజించారు కనుక విజయదశమి అయిందని. ఆ ఆనందతో జనం విచిత్ర వేషాలు వేసుకొని తైతక్కలాడారని. కనుక ఈనాడు విచిత్ర వేషాలతో ఆనందించాలని కొన్ని పురాణాలు ఆదేశించాయి. ఆశ్వయుజ శుద్ధ దశమి సాయంకాలం నక్షత్రాలుదయించే కాలాన్ని విజయం అని జ్యోతి శాస్త్ర గ్రంథాలు నిర్వచించాయి. ఈ విజయ కాలంలో ఏపని చేసినా విజయ ప్రదం గనుక రాజులు అపరాజిత దేవిని పూజించి, సీమోల్లంఘనంచేసి, దశమిపూజ జరిపి దేశాంతర ప్రస్థానం చేయాలని జ్యోశాస్త్ర. ధర్మశాస్త్ర గ్రంథాలు తెలుపుతున్నవి. వానలు వెలిసిన తర్వాత నిర్మలమైన శరత్కాలం రాజుల విజయ యాత్రకు అనుకూలం గనుక ఈ పండుగ క్షత్రియుల పండుగ అయి, తర్వాత జనసామాన్యం నూతన కార్యారంభ దినంగానూ, విజయ దినంగాను పరిణమించి ఉంటుంది.

ఈనాడు ఉదయం ప్రజలు తలంటి పోసుకొని, నూతన వస్త్రాలు ధరించి, ఇష్టదైవాన్ని కొలిచి, మృష్టాన్నాలు భుజించి సాయంకాలం మహోత్సాహంతో, మేళతాళాలతో ఊరిబయటికి పోయి, పొలిమేరదాటి జమ్మిచెట్టును పూజించి, తిరిగి గ్రామం ప్రవేశించి- పెద్దలకు జమ్మిఇచ్చి, నమస్కరించి, ఆశీర్వాదాలు పొందుతారు. జమ్మిఇచ్చేటప్పుడు.

"శమీశమయతే పాపం శమీశత్రువినాశినీ.

అర్జునస్య ధనుర్ధారీ. రామస్య ప్రియదర్శనీ

అనే శ్లోకం చదువుతారు. శమీ పూజ ఊరి పొలిమేర దాటడం— అనగా సీమోల్లంఘనం-ఈ పండుగనాడు అతిముఖ్యమైనవి. ఉత్తర భారతంలో రావణకుంభకర్ణుల బుట్టబొమ్మలుచేసి ఊరేగించి వాటిని పెద్ద మైదానంలో స్థాపించి కాల్చి వేస్తారు. దీనిని "రామలీల" అంటారు. పూర్వం సంస్థానాలలో -ముఖ్యంగా మైసూరులో- దర్బారులు, దసరా వేడుకలు గొప్పగా జరిగేవి.

కృష్ణరాయల కాలంలో విజయదశమి కడువైభవముగా జరిగేదని పోర్చుగీస్ యాత్రికుడు పీస్ వర్ణించాడు. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి తెలంగాణాలో స్త్రీలు బతకమ్మ వ్రతంచేసి దశమినాడు ఓలలాడిస్తారు. కొన్ని ప్రాంతాలలో బొమ్మల కొలువు పెడతారు.

(ద్వితీయ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళన ప్రత్యేక సంచిక నుండి.)


Professional Quality Transfer of VIDEO TAPE through

DIGITAL SYSTEM

(From PAL (for India/Pakistan) to NTSC (for U.S./Canada) or NTSC to PAL)

FREE PICK-UP and FREE DELIVERY DOOR-TO-DOOR ANYWHERE IN THE U.S./CANADA AT NO EXTRA CHARGE.

Transfer done at very competitive rates.

NO FLICKERING • NO COLOR DROP • COPY AS GOOD AS THE ORIGINAL




Ask for Sam

R.K. VIDEO DUB INC.

60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377

CALL TOLL FREE 1-800-851-8514 (Outside N.Y. State)

IN N.Y. STATE, CALL

(718) 639-2881 • (718) 779-5144 • (718) 429-2757

IN CANADA, CALL TOLL FREE 1-800-263-8181

Ask for Rita or John

IN FLORIDA, CALL (305) 372-9443



PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991

233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING & WEEKENDS APPOINTEMNTS AVAILABLE

# వాయిదాలవల

-ఎ. సుబ్బలక్ష్మి

మూర్తికి లక్ష్మికి పెళ్ళి జరిగి ఆరు నెలయింది. పెళ్ళి అయిన తరువాత మొదటి ముఖ్యమైన పండుగ ఉగాది ఇంక రెండు రోజులే వుంది. సాయంకాలము ఆఫీసు నుండి రాగానే లక్ష్మిని తొందరగా రెడీ అవమని, షాపింగుకెళ్దామని తొందర చేశాడు మూర్తి. సమాధానంగా క్రొత్త పేపర్ ప్యాకెట్ ఒకటి తెచ్చి అతని చేతిలో పెట్టింది చిరునవ్వుతో లక్ష్మి. ఏమిటి! అపుడే చీరకొనేశావే! అంటూ ప్యాకెట్ విప్పాడు. నెమలి రంగు జరీ బార్డరుగల పట్టుచీర.

చాలా బావుంది నీ సెలక్షను అంటూ కళ్ళెగరేశాడు.

బావుంటుంది కనుకనే మీరు యిక్కడున్నారు, చిలిపిగా నవ్వింది.

చీర నేత చూస్తున్న మూర్తికి ఆ మాటలర్థం అవడానికి ఒక నిమిషం పట్టింది. మురిపెంగా భార్యను చూసి ఇంతకీ రేటు చెప్పలేదు. ఎంత? ఎక్కడ? ప్రశ్నార్థకంగా చూశాడు. "నాలుగు వందలాయాభై! ఇన్‌స్టాల్‌మెంట్ పద్ధతిలో తీర్చాలి!" ఫరావాలేదని మెచ్చుకోలుగా చూస్తాడనుకొంటూ చూచింది—ప్యాకెట్ ఎగిరి వచ్చి మీద పడింది. అదిరి పడింది లక్ష్మి. మూర్తి దవడ కండరాలు బిగుసుకున్నాయి.

"ఇన్‌స్టాల్‌మెంట్ పద్ధతి అంటే నాకు మంట! ఎవరు కొనమన్నారు? ఘనకార్యము చేసినట్లు చెపుతున్నావు. నన్నడగకుండ నిన్నెవరు కొనమన్నారు చీర. అంతా ఆడపెత్తనం కాకపోతే" అరుస్తూనే వున్నాడు.

బెదిరిన లేడిలా చూసింది ఆమె. అసలు భర్తకు అంత కోపం ఎందుకు వచ్చిందో. అంతలేసి మాటలు ఎందుకంటున్నాడో అర్థం కాలేదు. మొదటిసారిగ భర్తకోపం చవిచూస్తోంది. కన్నీరాగలేదు. మూగగా చూస్తూ వుండిపోయింది.

కన్నీళ్ళతో వణికే పెదవులతో భయంగా, మూగగా తనకేసి చూస్తున్న భార్యను చూడగానే అతని కోపం గాలి తీసిన బెలూన్‌లాగా కరిగిపోయింది. ఇన్‌స్టాల్‌మెంట్ పద్ధతి తనకు సరిపోదని లక్ష్మికేం తెలుసు? ఇంకెప్పుడూ అలా కొనకని నెమ్మదిగా చెప్పి వుండాల్సింది. అనవసరంగా ఏడిపించాను. ఛీ! అనుకుంటూ జాలిగొలుపుతూ నిలబడ్డ ఆమె దగ్గరకు నడిచాడు.

"సారీ లక్ష్మి. నాకు చిన్నప్పటి నుంచి అంతే! అమ్మ స్టీలు బిందెలు, అండాలు వాయిదాల పద్ధతిలో కొన్నపుడు కూడ ఇలాగే రభస చేశాను. నాన్న చెల్లికి బంగారం తీసినపుడు ఇంట్లో చిన్నసైజు యుద్ధమే జరిగింది. ఇన్‌స్టాల్‌మెంట్ పద్ధతి అంటే చాలా మోసం లక్ష్మి! మూరు రూపాయల వస్తువు రెండు వందలు చెప్తారు. వడ్డీకి, చక్రవడ్డీ, ఆ చక్రవడ్డీకి చక్రవడ్డీ లాగుతారు. ఒక్కసారి ఇవ్వాలంటే బరువు కదా! వాయిదాల పద్ధతిలో చెల్లించటం అంత బాధ అనిపించదని మీరనుకుంటారు. కాని అందులోనే వుంది మోసం! ఇంకెపుడూ కొనకు" అంటూ ఇంకా ఆగని ఆమె కన్నీటిని తుడిచి, టవలందుకుని బాతురూము వైపుగా వెళ్ళాడు మూర్తి.

కట్నం తీసుకోవటమంటేనే అతనికి మంట అనుకుంది కాని ఇన్‌స్టాల్‌మెంట్స్ అంటే అంతకంటే తగని మంట అని ఇపుడే లక్ష్మి తెలుసుకుంది తను. అతనికి తెలియకుండా అతని నాన్నగారు ఇరవైవేల రూపాయల కట్నం అడిగిన తీరు, మంచి సంబంధమని నాన్నగారు అంతా ఒకసారిగ ఇవ్వలేనని పంటరాగానే కొంత కొంతగా ఇస్తాననడము, అబ్బాయికి తెలిస్తే మొదటికే మోసం వస్తుందని చేసేది లేక తన మామగారు ఒప్పుకోవడం, పెళ్ళి జరగడం కమల ముందు సినిమా రీలులా కదిలింది.

ఇరవై వేల రూపాయలకు తాను అమ్ముడుపోయానని, అదీ ఇన్‌స్టాల్‌మెంట్స్ పద్ధతిలో అని అతనికి తెలిస్తే! అమ్మో! ఊహించకోలేక వంటగదిలోకి పరుగుతీసింది.




# FORTH MARKETING

143-01 HOLLY AVENUE
FLUSHING, NEWYORK - 11355

GROWERS ** WHOLESALERS ** RETAILERS
*of all Tropical Vegetables & Fruits*

FRESH VEGETABLES JUST PLUCKED FROM GARDEN AVAILABLE EVERY WEEK

DRUMSTICKS ••• PAPRI ••• EGG PLANT ••• BITTER GOUARD
LONG BEANS ••• WINTER MELON ••• CHINESE SQUASH
INDIAN SQUASH ••• PICKLE MANGOES
FRESH CURRY & CORRIANDER LEAVES
AND MANY MORE

**VISIT OUR STORE WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS**

*Monday thro Friday : 9a.m. to 7 p.m.*
*Saturday, Sunday & Holiday : 9a.m. to 8p.m.*

We are just located adjacent to the
HINDU TEMPLE SOCIETY OF NORTH AMERICA

(718) 445-5700 Bus. (718) 353-7678 Res.

HINDU RELIGION

## DIVINE AND DEMONIC QUALITIES

..Dr. Venkat Kanumalla, Flushing, New York.

Any person having the following qualities is to be considered as progressing well in his pursuit of realising the Supreme Lord Narayana.

The best quality is fearlessness to speak out the truth whether someone likes it or not. Next is purification of one's existence by constantly chanting the great names of the Lord as "Om, Namo Narayana". Then acquire knowledge of the Lord by continuous reading of the scripture that deals with the greatness of the Lord, like Bhagawadgita and Srimad Bhagavatham. Try to give as much as possible to charity; not expecting anything in return (name, fame etc.) and that charity should be to the most deserving; One should never give to unscrupulous and unethical persons or causes. Try to obtain self control by resorting to perfect control over your senses so that you are the master of your sense organs, and never a slave to them.

Next develop austerity by observing fasts on the most important day, like Ekadasi (11th day after every full/new moon). Cultivate simplicity by living a simple life, eating a simple meal, living in a simple house, and in every dealing and day-to-day activity. Be non-violent by practising it in your speech and actions as words can hurt others as much or more, as our actions. The first step in this regard is to avoid all sorts of killing and encouraging killing killing by meat-eating, hunting and other forbidden activities. Be truthful, not only to others, but also to yourself. Other qualities are: freedom from anger (even if there is provocation), renunciation (from all worldly possessions and acquisitions), tranquility (not rejoicing when your tide is high and bemoaning when low), aversion to fault-finding (when we point one finger at others to show their fault, we should remember that three fingers are actually pointing at ourselves), compassion to all living creatures, gentleness in speech and actions, steady determination that Lord Narayana alone (or His incarnations like Rama, Krishna, Narasimha etc.) can give us liberation from the cycle of birth and death; forgiveness (even if he be our worst enemy), cleanliness (not only of the body, but of the mind too); freedom from envy and the passion for honor. All the above qualities will lead a person towards the Supreme Lord Narayana as they are all transcendental and divine.

The demonic qualities are arrogance, pride, anger, conceit, harshness and ignorance. Other aspects of demonic behaviour are to gratify the senses into the end of one's life, to thin, "so much wealth, I have by now, I will gain much more by some of my schemes". "He is my enemy, I subdued that enemy and the other enemies I am going to vanquish." "I am the Lord of everything. I am the greatest. I can enjoy in anyway I like. There is none equal to me or more powerful. I can do everything and anything I want". All these are demonic.

Self-complacent and dull witted, the demonic person is sure to fall down into the worst hell in due course of time. WE ALL HAVE A MIXTURE OF DEMONIC AND DIVINE QUALITIES. AN INTELLIGENT PERSON INTERESTED IN REALISING THE SUPREME LORD NARAYANA WILL CONSTANTLY TRY TO PURGE HIMSELF OF THE DEMONIC NATURE AND TO ENHANCE HIS DIVINE NATURE!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!

*For Your Legal Needs in the Tri-State Area*

**RADHIKA S. NAGUBANDI**

**ATTORNEY AT LAW**

**49 Maple Avenue, New City, NY 10956**

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Law, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY

**(914) 634-3696 — (914) 634-4004** (evenings)

**WE DELIVER THE BEST IN THE BUSINESS!**

SPECIAL SALE ON DEMO UNITS | LATEST IBM-PC AT IN STOCK

Hayes IBM HERCULES EPSON jr. PGS apple COMPAQ AMDEK QUADRAM CORPORATION OKIDATA WANG

(Our prices are the lowest in New York)

**DON'T COMPROMISE: COME TO THE SPECIALISTS!**

We Will Write Programs To Meet Your Business Needs.

PERIPHERALS: • MONITORS — all brands • PRINTERS • DISK DRIVES • MODEMS

SOFTWARE: • ACCOUNTING • EDUCATIONAL • MEDICAL • GAMES • TRAVEL AGENCY

**DATAGURU**

75-23 Broadway, Elmhurst, N.Y. 11373 (718) IBM-6100

## CALCULATION OF THE DAY, FOR ANY DATE AND IN ANY YEAR AND ANY CENTURY.

MR. P.V. RAMA RAO
Vizag, India.

The procedure is as follows. To make an easier explanation, the examples of dates given may be studied. DATE; 29-4-1925 OR 25 APRIL 1925

To find out the day for the above date, add the following:

1. Date as is = 29
2. For April month add 6 = 6
3. For 20th century in which the date is = 1
4. Add last 2 digists of the year as itis = 25
5. Add finally the number of times 4 will go in last two digists of the year 25/4= 6

Add total items 1 through 5 = 67
Divide the total sum of 67 by 7 and find the remainder: 67/7 Remainder 4 = 4

Follow the sequence of days from Sunday through Saturday as 1,2,3,4,5,6,0 respectively for the remainders we get. SO IN THIS INSTANT CASE OF REMAINDER 4, THE DAY IS RECKONED AS WEDNESDAY.

Remarks:
Out of the 5 items to be added, three items are within the date itself. Only unknown quantities are the number to be added against each of the 12 months and also the number to be added for each century. The following tables give those numbers:

For MOnth: January 0, February 3, March 3, April 6, May 1, June 4, July 6, August 2, September 5, October 0, November 3, December 5.

For Year: 1 - 6; 8 - 6; 15 - 6
2 - 5; 9 - 5; 16 - 5
3 - 4;10 - 4; 17 - 4
4 - 3;11 - 3; 18 - 3
5 - 2;12 - 2; 19 - 2
6 - 1;13 - 1; 20 - 1
7 - 0;14 - 0; 21 - 0

and so on, the same cycle repeats for every 7 centuries.

Special Note:
While calculating the day in each leap year, for the first 2 months, January and February, deduct 1 from the total of 5 items and then calculate. For the rest of the months in the leap year no such deduction is necessary.

Example in the Leap Year:
Date 25th February 1972.

1. Date: 25, 2. February 3, 3. 20th century 1, 4. Last two digits in the year 72, 5. Last two digits in the year divided by 4 18 Add for the total 119; subtract 1 = 118, divide this by 7 and the remainder is 6: So the day is FRIDAY.

KAMALA ENTERPRISES
INDIAN GROCERY STORE
(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

- Full Line Of Indo-Pak And West Indies Groceries
- Gold (Bangles, Coins & Chains).
- Jewelry (Semi-Precious Stones, Crystal, etc.)
- Sarees
- Video Movies (Tamil Telegu,
- Malayalam & Hindi Movies For
- Rent From $1.00 A Day
- Fresh Vegetables Every Week Including Karive Paku.

కరివేపాకు

OUR PRICES CAN'T BE BEAT
CHECK OUT OUR "SALE PRICES" ON SELECTED ITEMS EVERY WEEK.
- ASK FOR OUR MONTHLY PAYMENT PLAN AT NO INTEREST.

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
MONDAY THRU FRIDAY
10 A.M. TO 8:30 P.M.
SATURDAY & SUNDAY
8:00 A.M. TO 8:30 P.M.
Conveniently Located

SPECIAL
FOR $30.00 purchase Small S.S. Tumbler
FOR $60.00 purchase large Stainless Steel Glass
ALL FOR DELIVERY INFORMATION.

## Central science teacher wins national award

Vijayalakshmi Ramakrishnan, science teacher at Rapid City Central High School, has been named a presidential award winner for excellence in science and mathematics teaching.

An outstanding science and mathematics teacher is selected from each state in the nation, the District of Columbia and several trust territories, based on classroom performance, student progress and other professional activities of each teacher.

The 108 awardees will be in Washington, D.C., Oct. 21-24 to receive their awards, attend official Washington functions in their honor and share their professional expertise about teaching science and mathematics with their colleagues.

In addition to the recognition award, each teacher will receive a $5,000 grant from the National Science Foundation.

Ramakrishnan began teaching in the Rapid City district in 1976 and has been at Central since 1980. She currently teaches chemistry.

Ramakrishnan was named South Dakota's "Physical Science Teacher of the Year" in 1985. She came to Rapid City in 1969 from India with her husband, a civil engineering professor at South Dakota School of Mines & Technology.

The two South Dakota presidential awardees were chosen from six candidates in the state.

## మన వెలుగులు: ఉత్తర అమెరికాలో వెలుగుతున్న మరో తెలుగు ధ్రువతార

### శ్రీమతి విజయలక్ష్మి రామకృష్ణన్ (nee' ఉన్నవ విజయలక్ష్మి)



Vijayalakshmi Ramakrishnan
(ఉన్నవ విజయలక్ష్మి)

1986 లో అత్యుత్తమ విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయినిగా అమెరికా ప్రెసిడెంట్ బహుమతి నందుకొన్న శ్రీమతి విజయలక్ష్మి రామకృష్ణన్ (nee' ఉన్నవ విజయలక్ష్మి) తెలుగు పాఠకలోకానికి చిరపరిచితులు. ఆవిడ సౌత్ డకోటా రాష్ట్రంలోని రాపిడ్ సిటీ సెంట్రల్ స్కూల్లో పని చేస్తున్నారు. ఆవిడ విద్యార్థులు పెక్కు పోటీలలో పాల్గొని పలు బహుమతుల నందుకున్నారు. అమెరికాలోనూ, ఇతర దేశములలోనూ ఆవిడ ఎన్నో శాస్త్ర సంబంధమయిన వర్క్‌షాప్స్ ను నిర్వహించారు. సౌత్ డకోటా గవర్నరు విలియమ్ జాన్క్లో ఏప్రెల్ 18, 1986 తేదీని "విజయలక్ష్మి యు. రామకృష్ణన్ డే" గా ప్రకటించారు.

1969 లో అమెరికాకు రాక పూర్వం, మధ్యప్రదేశ్‌లోని బిలాస్‌పూర్‌లో జననమొంది, ఎం.ఎస్.సీ పట్టా పుచ్చుకున్న, శ్రీమతి విజయలక్ష్మిగారు 12 సంవత్సరముల పాటు చెరకు ఉత్పత్తి విధానములలో పరిశోధన జరిపి 3 పుస్తకములను రచించారు. వివిధ పత్రికలలో మాతృభాష అయిన తెలుగులో కథలను, కథానికలను, స్కెచ్‌లను ప్రచురించారు. "కిశోర ప్రాయం" అనే నవల, "మల్లెతోట" అనే కథల సంపుటి ప్రచురితమయ్యాయి. ఆవిడ భర్త శ్రీ రామకృష్ణన్ సౌత్ డకోటా స్కూల్ ఆఫ్ మైన్స్‌లో సివిల్ ఇంజనీరింగు ప్రొఫెసరు. వీరిద్దరూ కలిసి సౌత్ డకోటా రాష్ట్రం తరఫున బ్రిడ్జ్ పోటీలలో కూడా పాల్గొన్నారు. వివిధ రంగములలో ఘనత నొందిన శ్రీమతి విజయలక్ష్మిగారు మన తెలుగులందరకూ గర్వకారణం. తెలుగు జ్యోతిని చదివి అభిమానంతో ఈ మధ్య మరుగున పడ్డ తన రచనా వ్యాసంగాన్ని వెలికి తీసుకవచ్చి మనకు తమ రచనలను పంపిస్తామన్నారు. మన సమితి యావజ్జీవ సభ్యత్వాన్ని కూడా స్వీకరించారు. ఇలాగే అనేక విధములుగా శ్రీమతి విజయలక్ష్మిగారు అభ్యున్నతి నొందాలని కోరుతూ, తెలుగు కళాసమితి అభినందనల నందజేస్తున్నది ..॥కి.రా॥

ఏ సీమ వందైన, ఏ వాడనందైన తెలుగు ధాటికి సాటి ఎవరు నిలువగ లేరు.


**We bring you 78 years of service.**
**Dedication and Experience...**
**...We bring you our image —**

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Services:
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Please call for further information:

**Bank of Baroda**
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

Member FDIC

# తెలుగు కళా సమితి

సగర్వంగా సమర్పించు

# సనత్‌నగర్ సాంస్కృతిక సంఘము

[హైదరాబాద్ నగరం]

ప్రదర్శించు

## * వినోద కార్యక్రమం *

సమయం: నవంబరు 2, 1986 ఆదివారం సాయంత్రం 4:00 గం॥

ప్రదేశం: రేచెల్ కార్సన్ ఇంటర్మీడియెట్ స్కూల్ I.S. 237, 46-21 కోల్డెన్ స్ట్రీట్ ఫ్లషింగ్, న్యూయార్క్ (హిందూ దేవాలయం వద్ద)

ముఖ్యాతిథి: శ్రీ పి.ఏ. నాజరెత్, కాన్సల్ జెనరల్ ఆఫ్ ఇండియా, న్యూయార్క్:

కార్యక్రమము:

హాస్య నాటిక: "దస్తావేజులు"
పౌరాణికం: "శ్రీ కృష్ణ కర్ణ సంవాదం"
హరికథ: "శ్రీ కృష్ణ గారడీ"
లలిత సంగీతం: "వేణు నాదము"

ప్రదర్శకులు: శ్రీయుతులు: ఎరంకి సీతారామయ్య, కోకా రామకృష్ణా రావు, శ్రీ గోపాలరాజు, పి. వెంకట సుబ్బారావు, పి. సుబ్రహ్మణ్య శాస్త్రి, కేశవరాము, మృదంగం: శ్రీ సి.ఎస్. శాస్త్రి (తెలుగు కళా సమితి)

విరాళం: సభ్యులు: $5.00: సభ్యేతరులు: $7.00 మొదటి మూడు వరుసలు ప్రత్యేకం, అపరిమిత విరాళం
18 సంవత్సరముల లోపు పిల్లలకు ఉచితం

"సుమారు మూడు దశాబ్దాలుగా నాటక రంగములో నిపుణత, మేటి పేరును, ప్రఖ్యాతిని పొందిన ఈ బృందం అమెరికాలో పలుచోట్ల ప్రశంసలు పొందారు. న్యూజెర్సీలో వచ్చిన వారు, రాని వారు ఈ రకంగా మంచి ప్రదర్శన చూసే అదృష్టం లేదన్నారు. మరో సదవకాశం ఇదే. వస్తారుగా.

TELUGU FINE ARTS SOCIETY PROUDLY PRESENTS A SUPERB EVENING OF DRAMA, MUSIC & COMEDY BY

THE RENOWNED SANATNAGAR SAMSKRITIKA SANGHAM OF HYDERABAD, AP

On NOVEMBER 2, 1986, Sunday at 4.00 P.M. AT RACHEL CARSON INTERMEDIATE SCHOOL I.S. 237, 46-21 Colden Street, Flushing, NY. (Near Hindu Temple, Flushing)

PROGRAM: Chief Guest: Mr. P.A. Nazareth, Consul General of India, New York.

Comedy Drama: DASTAAVEJULU; Mythological Play: SRI KRISHNA KARNA SAMVADAM; Flute Recital; Harikatha: SRI KRISHNA GARADEE, Comedy monologues etc.

Participants: Messrs. Eranki Sitaramayya, Koka Ramakrishna Rao, Gopala Raju, P. Venkata Subba Rao, Subrahmanya Sastry, Kesava Ramu, Mridangam: Mr. C.S. Sastry of TFAS

Donations: Members: $5; Non-Members: $7; First three rows of seats are reserved for patrons. Children under eighteen years are free.

"THIS TROUPE HAS EARNED A WONDERFUL NAME FOR THEMSELVES AND FOR THESE ART FORMS FOR THE LAST THREE DECADES. THEIR PERFROMANCE WAS HAILED BY ONE AND ALL ACROSS AMERICA. IF YOU HAVE MISSED THE NEW JERSEY PROGRAM THIS IS ANOTHER CHANCE FOR YOU FOR A MEMORABLE EVENING."

Directions to the school: On Long Island Expressway East take Main Street exit. Make left at the light. After 1 mile make right onto Elder Street after Booth Memorial Medical center. make right onto Colden Street. Find school on the left.
ON LIE west take Main street exit and make a right onto main street and follow above directions.

For further information: Ms. Chimmiri (718) 445-6098; Dr. Jonnada (201) 267-1764; Mr. Sastry (201) 390-4037; Mr. Dama (718) 762-7173.

# తెలుగు కళా సమితి

సమర్పించు

## "దీపావళి వేడుకలు"

నవంబరు 8, 1986, శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు, కనాకమాక్ మిడిల్ స్కూల్, విదర్ స్పూన్ స్ట్రీట్, పిస్కాటవే, న్యూజెర్సీ

కార్యక్రమం: భమిడిపాటి రాధాకృష్ణ గారి

**దంత వేదాంతం** నాటిక

శ్రీయుతులు: ఎర్రగుంట్ల రఘునాథరావు, ఏ. సత్యనారాయణ, ఎ.ఎస్. రావు, తాడికొండ శివకుమార శర్మ, మరువాడ రాజేశ్వర రావు, Ms. కిరణ్మయి మొదలగు వారు,

**నృత్యములు, లలిత సంగీతం, వినోద కార్యక్రమం, మొ॥**

విందు భోజనము కూడా:

విరాళాలు: సభ్యులు: $4 ; సభ్యేతరులు: $6 (5-18 లోపు పిల్లలు, విద్యార్థులు): $2.

తప్పక రండి. విరివిగా పాల్గొనండి.

# THE TELUGU FINE ARTS SOCIETY, Inc.

( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )
77 Hillcrest Avenue, Morristown, NJ 07960

celebrates

D E E P A V A L I   F E S T I V I T I E S

On NOVEMBER 8, 1986, Saturday at 3.30 P.M. at CONACKAMACK MIDDLE SCHOOL, WITHERSPOON STREET, PISCATAWAY, NEW JERSEY.

with

a comedy drama by Bhamidipati Radhakrishna

D A N T H A   V E D A N T A M

by Sri Y.R. Rao, Dr. A. Sathyanarayana, Dr. A.S. Rao, Sri Tadikonda S.K. Sarma, Sri M. Rajeshwara Rao, Ms. Kiranmayee etc.
AND DANCES, MUSIC, VARIETY ENTERTAINMENT.

A SUMPTUOUS DINNER AFTER THE PROGRAM
PLEASE COME ONE AND ALL AND PARTICIPATE
Donation: Member Adults:$4, Non-Member: $6
children 5-18 yrs. & Students: $2
For Info: Dr. Jonnada (201) 267-1764, Mr. C.S. Sastry (201) 390-4037, Ms. Manikonda (201) 297-7422, Dr. Rao (718) 886-4647 and any of the Trustees.

## PLEASE SEE THE CHANGE IN THE DATE OF THE PROGRAM.

## NOVEMBER 8, 1986, SATURDAY AT 3.30 P.M.

Directions: 287 North to South Randolphville Rd. Exit - After Ramp Make a right - First Light make left on New Brunswick Rd. - After 3/4 mile it becomes Hoes Lane - Pass Centennial Avenue - At sixth light and Piscataway medical center Make a right on Park Ave. First right onto Witherspoon St. - School is on the right after 1/8 of a mile.

287 South to Possumtown Rd. Exit - After ramp right turn - First light make a left on to Centernnial Avenue - Next light make a right on Hoes Lane - At sixth light and Piscataway Medical Center make a right onto PARK Ave. First right onto Witherspoon St.- School is right after 1/8 of a mile.

Verrazano-Narrows to 278 West to 440 South to Outer Bridge Crossing to 287 North.

Lincoln & Holland Tunnels to New Jersey Turnpike to Exit 10 to 287 North.

Garden State Parkway South to Exit 130 to Rt. 1 South to 287 North.

Garden State Parkway North to 287 North. and follow above directions.


# Sari Emporium

**A UNIQUE SARI AND FABRIC STORE**

SERVING CENTRAL NEW JERESEY

**KIND OF A STORE
YOU HAVE BEEN WAITING FOR
WHERE QUALITY COSTS LESS**

**§§§§§ GRAND DIWALI SALE §§§§§
is going on/save
upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
(201) 283-4768

¶ Exit 131 off Garden State Parkway - Take left at the exit. Then Sharp left - Right at next light.


"ఏమండీ మిల్కాసింగ్‌ని ఎప్పుడన్నా చూశారా?" అన్నాడు గోపి కుటుంబంతో.

"లేదండీ. చూపిస్తారా?" కుటుంబం.

"దానికేం భాగ్యం. ఓ వంద ఇలా గివ్వండి" అడిగాడు గోపి దాన్ని తీసుకొని.

"మిల్కాసింగ్ ఏమిటి? అతని బాబులా పరిగెడతాను చూడండి" అంటూ ఒక్క పరుగున దౌడుతీశాడు గోపి.

నోరుతెరుచుకుని అలా వుండిపోయాడు కుటుంబం.

—కె. రమా ప్రభాకర్. పుంగనూరు

A CORRECTION IN THE SEPTEMBER 1986 TELUGU JYOTHI

We regret the unintentional error in the directions to KUMARI APARNA KOLLI Dance Debut at SUFFERN JR. HIGH SCHOOL, HEMION RD. SUFFERN, ON Oct. 18, '86. The following are the correct directions with the error underlined. Any inconvenience regretted. Ed.

From Westchester/Connecticut:

Take Tappan-Zee Bridge-continue on 287 West/87 North for about 10 miles-After paying toll, take Exit 14B for Airmont road/Suffern-Left at ramp. Go ¼ mile-make right at route 59 West-At first light, make right at Hemion Road. (Note:the street at left is Campbell Ave.) The school parking lot entrance is about ½ mile on the right.

From Manhattan/Queens/Long Island:

Take George Washington Bridge-Upper level-stay on slow lane (Extreme right lane)-At the end of the bridge take Palisades Parkway. TAke Exit 9 for NY State Thruway 287 West/87 North. After paying toll, take Exit 14B and follow instructions above.

From New Jersey:

Take Garden State Parkway North to NY State Thruway 287 West/87 North. After paying toll take Exit 14B and follow instructions above.




విజయవాడలో ఇద్దరు మిత్రులొక డ్రామా నుండి ఇంటికి వెళ్తూ యిలా సంభాషించు కొన్నారు.

"ఏరా! యిందాక 'రామదాసు' (నాటకంలో) శ్రీరామా, గోవిందా అంటూ మధ్యలో నీ ముంతమొయ్య అన్నాదెవ్రిట్రా? రాముణ్ణా? లేక తానీషానా?"

"నీ ముఖం ఆ టైమ్‌లో వాడి నోట్లో దోమ దూరిందంతే"

* * *

కొత్త దంపతులు, కొత్తగా కాపురం పెట్టారు కాపురానికి సరిపడా పాత్ర సామానులు ఆ రోజే ఇంటికి తీసుకువచ్చాడు పాకెట్లతో.

ఆమె గబగబా ఎదురెళ్ళి పాకెట్లు అందుకుని, విప్పిచూసింది అన్నీ ప్లాస్టిక్ సామాన్లే. ఆశ్చర్యపోయింది. వెంటనే అడిగింది.

"ముందు ముందు నా ఆత్మరక్షణ కోసం...." అన్నాడా కొత్త పెళ్ళికొడుకు తాపీగా

"ఇంత వరకు మా ఇంటి ప్రక్క ఎవ్వరూ దిగలేదు. దిగినా వెంటనే వెళ్ళిపోయేవారు. మీరు మాత్రం ఇంటిలో దిగి చాల రోజులున్నారు చాలా మంచివారులా వున్నారు" అని అడిగాడు సంగీత విద్వాంసుడు సుబ్బారావుని.

"నేను మీ ఇంటి ప్రక్కే దిగడానికి కారణం చుట్టాలబాధ భరించలేక చుట్టాలొచ్చినా మీ శాకిడికి తట్టుకోలేరని" నవ్వుతూ చెప్పాడు సుబ్బారావు.

—రావువల్లి పార్థసారధి, చినమేరంగి


# You have a friend



## FOR YOUR EVERY BANKING NEED

## STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
DEPOSIT ACCOUNTS
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account

INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business

OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

## * ఓ గోచీపాతలవాడితో భేతాళుడి పాట *

ఈ ఊరు నీదన్నావ - అన్నావా?
అలాగే వాడిది, ఈమెది, ఆతనిది,
వారిది, వీరిది అన్నావ - ఒప్పుకుంటావా?
ఈ ఊరు మొత్తం వెయ్యెకరాలున్నాయ
ఊళ్లో మొత్తం నూరు గడపలున్నాయ
నే చెప్పేది కరట్టేనా!
రెడ్డయ్యగారికి, ఆరి పెద్ద భార్యగారికి,
కొడుకులకీ, కోడళ్లకీ కలిపి
నాల్గొందలెకరాలున్నాయ్యా
ఆపైన
నాయుడు బాబుగోరి కుటుంబంలో
సిన్నాపెద్దా మళ్ళనీ కలిసి
నాల్గొందలెకరాలున్నాయ్యా
ఇహ సెట్టిగోరివి, శాస్త్రుర్లుగోరివి
బలిజవోరివి, సాతానోరివి
ఆచారిగోరివి, వగైరా వగైరా గోర్లవి
పాతిక గడపలోళ్లకి
రెండొందలెకరాలున్నాయ్యా?
రెండు నాల్గులు ఎనిమిది, అవునా?
ఎనిమిదికి రెండు జోడిస్తే పది, ఆవునా?
మొత్తం పది నూరెకరాలా
మూప్పై గడపలోళ్లు సదురుకున్నారా
నే సెప్పిన లెక్క తప్పైతే సెప్పుదీసుకొట్టు!
మరికే నీకు, ఆడికి, ఆమెకి, అతగాడికి
ఆరికి, ఎవరికి
ఏం మిగిలిందిరా ఈ ఊర్లో?

కుంట భూమి లేనోళ్లు
ఈ ఊరు మీదెట్టేందిరా
ఊరు మీదైతే బూవంతా ఆళ్లదెట్టైందిరా?
ఈ పెన్నికి సమాధానం ఎతుక్కోకుండా
కూసున్నంతకాలం మీ బతుకు బుగ్గినట్టే.
తెలిసీ ఏం సెయ్యలేరో
బలిసినోడి పోలీసుల బూట్లకింద మీ
పేనాలు తన్నుకోవాల్సిందే!
ఏమన్నా సేసేరో
ఆడి లాఠీ తగిలి
మీ తల్లు ఎయ్యి సెక్కలవ్వాల్సిందే
సెక్కలైతే మటుకు మిమ్మల్ని
మారో సర్గంలో ముడేసే పూచీ నాది!
(* అని చెప్పి ఫకాలున నవ్వేసి
శవంతో సహా చెట్టెక్కి
కూర్చున్నాడు భేతాళుడు *).

— సి. యస్. మురళి,
లాస్ ఏంజలీస్, కాలిఫోర్నియా




N. SETHIA (N.Y.), INC.

IMPORTERS OF BURLAP & HEMP
EXPORTS - YOU ASK, WE WILL SUPPLY

**Vivek Bendre**
VICE PRESIDENT

310 MADISON AVENUE, SUITE 704
NEW YORK, N.Y. 10017
TEL: 212/557-1114/15/54
TLX: WU 128250

# నిరాహారదీక్ష

పదేళ్ళ రాము ఒక రోజు స్కూలుకు వెళుతూ "అమ్మా! మా బడి దగ్గర పిల్లలంతా ఐస్‌క్రీమ్ తింటున్నారు. నాకో పావలా ఇయ్యవా!" అనడిగాడు గోముగా.

"లేదు నాన్నా! ఇవ్వాళ అన్నంలోకి పచ్చడేం చేయాలో ఆలోచిస్తున్నా! రేపుగాని, ఎల్లుండిగాని నాన్నకు చెప్పి ఇప్పిస్తాలే!" అంది తులసి.

పరమ సంతోషంగా పరుగులంకించాడు రాము.

నాలుగు రోజుల తర్వాత 'నాకో అర్ధ రూపాయి ఇయ్యవా!" అనడిగాడు తల్లిని రాము.

"ఏమిట్రా మొన్న పావలా అడిగి, ఈ రోజు అర్థ రూపాయి అంటున్నావు!" అంది తులసి.

"మరేం లేదమ్మా! మా బడి దగ్గర ఈ రోజు చెరకురసం బండి వచ్చింది. ఒక గ్లాసు అర్థ రూపాయి... అందుకని!" సమాధానమిచ్చాడు.

కన్నబిడ్డ చిన్నపాటి కోరిక తీర్చలేని తన స్థితికి తానే జాలిపడిందా తల్లి.

"అలాగే నాన్నా! నాన్నకు చెప్పి ఇప్పిస్తాగా!" అంది బాధను దిగమింగుతూ!

మరో నాలుగు రోజులు గడిచాయి. తులసి భర్త చిరిగిన చొక్కాను కుడుతూ కూర్చుంది. రాము వచ్చి నిల్చున్నాడు.

తులసి తలెత్తి చూసి "ఏం నాన్నా!" అంది.

"మరి!" అన్నాడు మెల్లగా.

"అర్థ రూపాయేనా! నాన్నతో చెప్పాను... ఇస్తామన్నారు. రెండు రోజుల్లో తప్పకుండ ఇస్తామన్నారు. నీ బుజ్జి బొజ్జను చెరకురసంతో నింపుదువుగాని!" అంది నవ్వుతూ.

"అది కాదమ్మా!"

"మరేం కావాలి".

"బడి పిల్లలంతా కొబ్బరి బొండాలు తాగుతున్నారు. మరెప్పుడూ అడగను. చెరకురసం కంటే బాగుంటాయట! నేనొక్కటి తాగొద్దా! రెండురూపాయిలన్నారు!"

పసివాడి మాటలు విన్న తులసి హృదయంతరుక్కుపోయింది. తన భర్త ఒక చిల్లర కొట్లో చిన్న గుమస్తా. వాళ్ళిచ్చే రెండు వందలతో ఇంటి అద్దె, కుటుంబ ఖర్చులు జరగాలి. అత్తా మామలు మంచంలోంచి కదల్లేని స్థితి. వారిని కనిపెట్టుకొని తను ఎల్లప్పుడు ఇంట్లోనే వుండాలి. లేకపోతే తనుకూడా ఏదో ఒక చిన్నపని చేసుకోగలదు. భర్త మరి ఏ ఇతర శారీరక శ్రమకు సంబంధించిన పని చేయలేడు... కొన్ని క్షణాలు మౌనం వహించి "అట్లాగే నాన్నా" అంది.

అనుక్షణం తులసి "కన్నబిడ్డ కోరిక ఎలా తీర్చాలా" అని ఆలోచిస్తోంది. భోజనం కూడా అర్థాకలితోనే గడుస్తుందాయె.

వారం రోజుల తర్వాత పుస్తకాల సంచి చంకకు తగిలించుకొని పరుగున వచ్చాడు రాము.

బిడ్డ ముఖంలోకి చూడలేక తులసి తలదించుకుంది. రెండు నిమిషాల తర్వాత రాము తటపటాయిస్తూనే పలకరించాడు.

"అమ్మా"

తలెత్తి 'ఏం' అన్నట్లు చూసింది.

"నాకు డబ్బులు వద్దమ్మా".

"ఎందుకని?"

"నిరాహారదీక్ష చేస్తున్నాను."

"ఏమిటి బాబు నువ్వనేది. కొబ్బరిబొండా కొనడానికి డబ్బులివ్వలేదనే కోపంతో అలిగి నిరాహార దీక్ష చేస్తావా. తప్పు కదూ" అంది తులసి బాధను దిగమింగి.

"ఛ! అదేం కాదమ్మా."

బజార్లో ఎవరో రోడ్డు మీద నిరాహారదీక్ష శిబిరం వేశారట. అందులో కూర్చున్నవాళ్ళకి పొద్దున్నే భోజనం పెట్టించి, ఐస్‌క్రీమ్, చెరకురసం, కొబ్బరి నీళ్ళు, నారింజ రసం ఇప్పించి, రోజుకు పది రూపాయిలిస్తున్నారట. రేపు ఆదివారం బడి లేదుగా. నేనెళ్ళొద్దా శిబిరానికి" అన్నాడు అమాయకంగా బతిమలాడే ధోరణిలో.

తులసి అవాక్కయి రాము ముఖంలోకి చూస్తుండిపోయింది.

కెప్టెన్ షేక్ మౌలాలి.

Century 21
REALTOR MLS
ANN CAIAZZO REALTY, INC.
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

o Buying a home
o Selling a home
o Commercial and Investment property
o Relocation assistance

MURALI B. MANIKONDA
Sales Associate

Each Office is Independently Owned and Operated

WITH BEST COMPLIMENTS FROM

DR.PRASAD R.GUDAVALLI

AND

GOOD CARE NURSING AGENCY

SUITE 1412, 1 Hanson Pl,
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300

YOUR TAXES

## 401(K) PLANS

VENKAIAH DAMA*

In the current massive TAX Reforms the only remaining Tax Shelter to many is 401(K). For employers, the 401(K) offers a highly visible and cost-efficient retirement benefits--in the case of smaller firms, sometimes their only one. With a 401(K), employers can leverage their contribution dollars by using them to induce employees to save for their own retirement, relieving pressure for more expensive benefits from company-payall plans. For employees, 401(K) offers an opportunity to tailor a tax-deferred capital accumulation program to their own financial and retirement needs, with contribution limits that will remain far more generous than alternative arrangements such as Individual Retirement Accounts.

A 401(K) plan is primarily a profit-sharing plan in which employers can vary the amount of their contributions based on the company's profitablity. The plan can replace or be added to an existing defined contribution or defined benefit plan. For example, if a company has a profit-sharing program in place, it can be amended to add the special features of a 401(K) without an employer match. This supplement enables the employer to offer employees the benefits of 401(K) plans inexpensively.

The plan establishes an individual account for each employee which holds his or her contribution, the employer's contribution, and interest accrued or gains realized through the investments. Employees typically are given the opportunity to self-direct the account, making choices often include guaranteed funds, mutual funds, life insurance or annuity products.

By including life insurance in the plan, a company can improve the participation of lower-paid employees significantly. This is because a 401(K) plan enables exployees to purchase life insurance with tax-deductible dollars--a benefit appreciated by all who currently own or need life insurance protection.

Employers may want to consider combining a 401(K) with their profit-sharing plan to capture the following powerful tax advantages which should not be affected by proposed tax reform measures:

-All amounts contributed to the plans are deductible by the employer within general profit-sharing limits.

-Under salary reduction plans, employees reduce their gross taxable income by the amount they contribute to the plan.

-Employees pay no current federal income tax on the amount of employer contributions allocated to their account.

-All investment earnings on amounts contributed to the plan compound tax free until distributed to the participant.

-When the account balance is distributed after age 59 1/2, many employees will be in a lower tax bracket and may have favorable five-year averaging available to them.

Additionally, 401(K) plans may have loan provisions identical to those of any other qualified plans, creating an attractive opportunity for employees to pay themselves interest which then will accrue on a tax-deferred basis. Often, a loan may be a better method for employees to get their money than through making a hardship withdrawal.

* Tax, Insurance and Pension Consultant

ANNOUNCEMENT FROM THE TELUGU ASSOCIATION OF NORTH AMERICA (TANA) - TANA PHYSICIANS

On the lines of the successful "Medical Conference" organized by TANA Physicians in Hyderabad (A.P.) in JULY, 1986, another conference is planned for JANUARY 6,7 and 8 of 1987, in TIRUPATI, ANDHRA PRADESH. Those who are interested in participating are requested to contact DR. RAGHAVENDRA PRASAD (213) 402-3220. Another conference on rural development schemes is being planned. Details are forthcoming.

# చవకలో ఓ యిల్లు




శ్రీ యస్సే. మురళి

రామారావుకు యిల్లు కావాల్సొచ్చింది. ఇల్లు ఎవరికి అక్కరలేదు? అదే గమ్మత్తు! ఇన్నాళ్ళు రామారావుకు ఇల్లు అక్కరేలేకపోయింది. తను ఎక్కడకెళితే అక్కడికే అతనితోపాటు యిల్లొచ్చేది. నాలుగేళ్ళ మూడు నెలల క్రితం కాబోలు రామారావు నాకు యిల్లు కావాల్సొచ్చిందన్నాడు నాతో. అనక ఏంచేస్తాడు? నాలుగేళ్ళ మూడునెలల క్రితం రామారావుకు పెళ్ళయింది పెళ్ళయ్యాం తర్వాత పెళ్ళాం కాపరానికి వస్తానంది. కాపరం కోసం ఓ యిల్లు కావాల్సొచ్చింది.

సోమాజిగుడా, మిరియాలగుడా, దోమలగుడా అంగుళం వదల కుండా గాలించాడు. చిక్కడపల్లి, కుక్కడీపల్లి, బోయిన్‌పల్లి సూర్యుడితో పాటు కలిసి తిరిగాడు. మొత్తానికి హైదరాబాదు, సికిందరాబాదు నగరాలు మూలమూలా దులిపి దుమ్ము కొట్టుకుపోయాడు. విసిగిపోయాడు. అతను యిస్తానన్న మూలవేతనం (బేసిక్), అతను తీసికోనున్న కరువుభత్యం (డి. ఎ) అతను వాగ్దానం చేసిన వార్షిక వృద్ధి (యాన్యువల్ యింక్రిమెంటు) ఎవరికీ నచ్చేయి కాదు. నచ్చనికారణంగా అతనికి నచ్చిన యిల్లెక్కడా దొరకలేదు.

విసిగిపోయిన రామారావు మరి విసగలేక విసుక్కున్నాడు. రామారావు భార్య రేవతి. రామారావు కంట్లో చక్కనిచుక్క. అంటే అతని హృదయంలో చేరి రాత్రింబవళ్ళు మధుర సంగీతాన్ని ఆలాపిస్తున్న కోయిల. ఆ చక్కనిచుక్క కాపరానికి రావాలని ఆత్రుతపడుతున్న సంగతి మొదటిపేరాలోనే పేర్కొన్నాను. అలాగే రామారావును ఆత్రం పెట్టిన సంగతీనూ. రామారావు పడ్డ అగచాట్లు రేవతికి చెప్పాడు. అది విని ఆమె బాధపడి అతడ్ని మరి తిరగొద్దని వేడుకొని ఆలోచించిచూద్దాం అని పూరడించింది. రామారావు. రేవతి రెండు వారాలపాటు విడివిడిగాను, మూడవవారంలో ఉమ్మడిగాను ఆలోచించారు.

ఓ రోజున ఓ ఆలోచన తళుక్కున మెరిసింది రేవతికి. ఆలోచన లెప్పుడూ తళుక్కున మెరవడం మామూలు.

మనమే ఓ యిల్లు కట్టుకుంటే సరిపోతుంది అందామె.

రామారావు ఆశ్చర్యంగా చూశాడు రేవు (రేవతి) కేసి.

ఆశ్చర్యం ఎందుకో అర్థం కాలేదు రేవతికి.

ఆశ్చర్యం అక్కర్లేదు. మహారాజులా కట్టుకోవచ్చు అంది రేవతి

నీ మేధకు నా ఆశ్చర్యం అనే భావన వెలిబుచ్చాడు రామారావు.

రేవతి చక్కని చుక్క, మధురగాయని. కోయిల మాత్రమేకాదు, మెదడు చురకత్తి. ఆ సందర్భంలో అటువంటి ఆలోచన రావడం తేఃకా మరి, ఇల్లు దొరక్క విసిగిన వాళ్ళకెందరికి యిల్లుకట్టుకుంటే సరిపోతుందని తోచింది కనక.

ఇల్లు కట్టుకోవాలన్న విషయం తేలిపోయింది. (రామా) రావు రేవు జంట నగరాలు కలయదిరిగారు ఓచోట ఓ నిశ్చలమైన స్థలం ఎన్నుకుని ఖాయం చేసుకున్నారు. ధరలు కొనుగోళ్ళు గురించి ఆఖున్న చెప్తాను. ఆ స్థలానికి చుట్టుపట్ల ఆకాశానికి నిచ్చెనవేసే తాళ్ళు, నేలను కాదనలేకున్న ముళ్ళపొదలు విరివిగా మసలుతున్నాయి. దూచాన ఎక్కడో యిల్లు

ముందు ఆంధ్ర జ్యోతి 1970 లో ప్రచురింపబడింది


*SHAMIANA*

**SHAMIANA SWEET CENTER**
*DIV. OF MAYA OVERSEAS FOOD INC.*

72-27 37TH AVE.
JACKSON HTS. N.Y. 11372.

SWEETS,SNACKS & SAVOURIES OF INDIA AND PAKISTAN

CONTACT MRS. MODI FOR SPECIAL PRICES ON BULK PACKINGS OF SWEETS, SAMOSAS(ALL TYPES), AND OTHER SAVOURIES FOR *TFAS* READERS.

(718) 458-8512

*MAIL ORDERS PROMPTLY EXECUTED.*



**Krishna M. Vempaty**

ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including Discrimination, Real Estate, Wills, Estates Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY

ROOM 302

NEW YORK, NY 10010

(212) 242-3333

న్నాయా అన్నట్లు అనిపిస్తోందేగాని కనిపించడం లేదు. మానవమాత్రులు ఆ స్థలానికి దూరంగా వుండిపోయారు నేటివరకూ. స్థలం అంతటా ఒకే సమతలంగా లేకపోయినా. గుంటలూ గోతులూ వున్నా మనకదే సరైన చోటు అంది రేవ. రావుకు యీపాటికి రేవ మాట ఖదేరావు. జయూర న్నాడు.

ఇల్లు కట్టుకోడానికి ఏమేం కావాలి? స్థలం కావాలి. ఆ సమస్య తీరిపోయింది. గునపం. పార. దిమ్మిస కావాలి. తేలిగ్గానే సంపాదించవచ్చు. పునాదికి రాళ్ళు! పునాది లేకుండా కట్టుకుంటే ఆ గోడవే వుండదు ఆ విషయం యిద్దరూ కలిసి తేల్చివేశారు. గోడలు కావాలి. పునాది లేనప్పుడు గోడలు అనవసరం. మట్టి గోడలతో సరిపుచ్చుకోవచ్చు. మట్టిగోడలు నిలవడం ఎలా? వద్దు! మట్టి గోడలు నిలవడం కుదరదు కనక మట్టి గోడలు వద్దు.

మట్టి గోడలూలేక, యిటుక గోడలసలేలేక ఏం చెయ్యడం.

రేకు గోడలతో సరిపెట్టుకోవచ్చు రేకులు సంపాదించే ప్రయత్నంలో పడ్డారు యిద్దరూ. హైద్రాబాదులాంటి మహా నగరంలో ఆరు గంటలు తిరక్కుండానే పాతికదాకా కిరసనాయిలు డబ్బాలు దొరికాయి. రేకులు కొనుక్కుని వుండచ్చు రామారావు రేవతి. కాని వాళ్ళకి యీపాటికి కొనడం మీద నమ్మకం పోలేదుగాని, కొనకుండా వుండడం మీద నమ్మకం కలిగింది. అయినా కిరసనాయిలు డబ్బాలు, ఉపయోగించే పుణ్యాత్ములు లేక వృధా అయిపోతుంటే వీళ్ళు వాటిని ఉద్ధరించడానికి పూనుకున్నారు. గోడలు రేకులైనపుడు కప్పుకూడా రేకులుకాక తప్పదని తేలిపోయింది. అయితే యీ రేకులు నిలవడం ఎలా?

ఇనప కడ్డీలు కావాలి. కనీసం పాతిక యినప కడ్డీలు. అవి సంపాదించే ప్రయత్నాన పడ్డారు. ఇక్కడవాళ్ళకు కొంత ఖర్చు తప్పింది కాదు. ఫరవాలేదు అంది రేవతి. శరీరానికి మరికొంత పని కల్పిస్తే సరి. మరి కొంత చమట ఓడిస్తేసరి అనుకున్నారు శ్రమజీవి రామారావు రేవతికి తెల్లకుండా.

ఆ తర్వాత ఒక పటకారు, ఒక స్క్రూడ్రైవరు సంపాదించారు వాళ్ళు. ఓ రోజు వాళ్ళకవి వరాల్లాగా ఓ రోడ్డున దొరికాయి. వాళ్ళు అక్కడి చెత్తని గాలించారా అని అడగడం అన్యాయం. ఇటూ అటూ కదిలించడం గాలించడం అనరు. పటకారుకి ఒకటే కాడవుంది. రెండవది సగంలో విరిగింది. దానికి కర్రతో రెండవకాడ పూర్తి చేయించి పళ్ళకి కాస్తంత పదును పెట్టించడం క్షణంలో చేయించాడు రామారావు. అలాగే స్క్రూడ్రైవరుకి మొన దిద్దించడం జరిగింది. కొన్ని వస్తువులు కొనక తప్పలేదు వాళ్ళకి. ఒక కిలో చిన్న మేకులూ, స్క్రూలూ, ఒక చుట్ట యినపతీగ అవీ కొనాల్సొచ్చింది. కొన్నారు మరి. కొన్నందుకు వాళ్ళేం బాధపడలేదు.

అన్నట్టు ఈ యింటి నిర్మాణంలోనే చేసిన సాయం పెద్దగా చెప్పుకొనే ఉద్దేశం నాకులేదు. కానీ, నిజాన్ని మరుగునుంచ కూడదు కనక తెలియపరుస్తున్నాను. గునపం ఒకటి, పారలు రెండు, దిమ్మిస ఒకటి మా యింట్లోంచి యిచ్చాను నేను. రామారావు మరీ అంత పరపతిలేని వాడేం కాదు. పెద్ద పెద్ద వాళ్ళతో పరిచయం వుంటే ఆ మాత్రం సహాయం మీకయినా జరుగుతుంది. మరో విషయం. వాళ్ళు యిల్లు కట్టుకోవడం పూర్తయేవరకూ మా వసారాలో మకాం పెట్టుకోండన్నాను. వాళ్ళు పాపం ఏం అనుకోలేదు అలా అన్నందుకు ఒకవేళ లోపల ఏదో అనుకున్నా పైకి కనబరచలేదు. ఏం అనుకుని వుండరు నిజానికి. గౌరవంగా బ్రతికినన్నాళ్ళు పెద పెద్ద భవనాల మరుగు అక్కరలేదన్నాను. మనం భారతీయులం అని చెప్పాను. అతనికి తెలియదని కాదుగానీ, నాకు తెలుసున్న విషయాలు నేను చెప్పకుండా ఎలా?

నే చేసిన సాయం గీతా పారాయణ చేస్తున్నానని మీరపార్థం చేసుకుంటారనే భయం పీకుతున్నా నిజాన్ని దాచడం గురించి పై పేరాగ్రాపులో చెప్పిన మాటలే యిక్కడా వర్తిస్తాయి. కనక మా యింట్లో పాకేజీ పెట్టలుంచే వాటిల్లోంచి ఒక రెండు మంచివి అడిగి తీసుకున్నాడు రామారావు అని చెప్పాల్సొస్తోంది.

ఈ విధంగా సామాగ్రి అంతా సమకూర్చుకున్న రామారావు రేవతి సహాయంతో స్వయముగా యిల్లు కట్టుకునేందుకు ఉపక్రమించాడు. నలుచదరంగా వున్న స్థలంలో వందలో సగం చదరపు గజాలమేరలో నాలుగు మూలలా గజం లోతున్న గోతులు తవ్వారు యిద్దరూ కలిసి. (ఈయింటి


# OUR COMPLIMENTS

# TO

# B & A SECURITIES CORPORATION

## ...For a job well done...

We appreciate their acumen in Private Placement Real Estate investments and maintaining highest standards of professionalism.

**B & A Securities Corporation**
**477 E. Butterfield Road, Suite 401**
**Lombard, Illinois 60148**

**Chinna B. Boddipalli, President**

**In Illinois: 312-964-2255**
**Toll Free: 800-323-6368**

Balcor

An American Express Company

AMERICAN EXPRESS

నిర్మాణం అప్పుడప్పుడు వెళ్ళిచూసే అదృష్టం నాకు కలిగింది) ఒకే ఎత్తుకు నాలుగు ఇనపస్తంభాలు (అంటే రెండు ముఖాలున్న యినపబద్దీ వూచలు) నాలుగు గోతుల్లోనూ పాతారు. మధ్యలో వాటికంటె ఎత్తుగా వున్న రెండు స్తంభాలు వందలో సగం చదరపు గజాలమేర కలిగిన చతురస్రపు ఎదురు బదురు భుజాలమీద పాతారు. ఇంజినీరింగు విషయాలు తెలుగులో చెప్తున్నప్పుడు యీ మాత్రపు దొంకతిరుగుడు రాక మానదు. కోప్పడకండి. ఎంతో లాఘవంగా. ఈ ఆరు స్తంభాలకూ రెండు ముఖాలుగా వుండే కప్పుకు వీలైన చట్రం ఒకటి బిగించారు.

-3-

గృహనిర్మాణం యింతవరకూ వచ్చేసరికి ఓ చిన్న యిబ్బంది వచ్చింది. ఆ యిబ్బంది ఓ పెద్ద తుఫాను రూపంలో వచ్చింది. ఆ తుఫాను ఓ బలమైన మారుతాన్ని వెంటబెట్టుకు వచ్చింది. ఈ గాలి దాగా వచ్చిన సమయంలో రామారావు వాళ్ళు కష్టపడి తిరిగి సంపాదించిన డబ్బారేకులు మూడు ఫర్లాంగులు తూర్పుగా ఎగిరి, అక్కడిన్నుంచి గాలి వాటం మారడం వలన అయిదు ఫర్లాంగులు దక్షిణంగా వెళ్ళి, ఆఖర్న పశ్చిమానవున్న బర్రెలపోతు గున్నయ్య వాకిట్లో పడ్డాయ్. వీటి వివరాలు తెలీని రామారావు తుఫాను నిష్క్రమించాక ఓ విషాదమైన ఉదయాన బావురుమంటున్న యింటి స్థలానికి వెళ్ళిచూసి, ఆశ్చర్యపోయేందుకు కూడా ఓక్షణం నిలబడక, తూర్పు, దక్షిణం, పడమర వైతికి అవి బస చేసిన యింట వాకపుచేస్తే, బర్రెల పోతు గున్నయ్య సాదరంగా ఆహ్వానించి తమ యింటికి అనాహ్వానితంగా వచ్చిన రేకులు రామారావు బహుమతిగా స్వీకరించడానికి తనకెంతో సంతోషంగా వుందని రామారావు తన మాటగా, తన భార్య బర్రెల కామేశ్వరీ పోతు గున్నయ్య మాటగా చెప్పి పంపించాడు. పోతు గున్నయ్య మాట, అంతఃకరణ, ఆప్యాయతల్లో స్నానంచేసిన రామారావు ఎంతమాట ఎంతమాట అన్నాడు. రేవతీ రామారావు యీమాట విని అయ్యో మీ మొహమాటం శోధ్యంగానూ, అని బిరుబుర్రు లాడితే ఎంతమాట ఎంతమాట అన్నాడు మళ్ళీ.

ఈసారి యిలాకాదు అంది రేవు. అవును యిలా కాదు అని ఒప్పుకున్నాడు. రావు.

ఇప్పుడిక రేవతి పనిలోకి వచ్చింది. రేవతి వాళ్ళ వూళ్ళో ఓ పెద్ద చక్కెర ఫ్యాక్టరీ కట్టిస్తున్నారు దొరతనంవారని రేవతి విన్నట్లు నొక్కిచక్కాణించింది. చక్కెర ఫ్యాక్టరీ నిర్మాణం దొరకపుచ్చుకున్న కాంట్రాక్టర్ల దగ్గర వాళ్ళన్నయ్య శనగల నరశింహస్వామి వాళ్ళ బావ రేవతిని పెళ్ళి చేసుకుందామని కుదరకిపోగా, మావగారు ధనియాల కుటుంబరావు కూతురును కాంతని పెళ్ళిచేసుకున్నా వేరుశనగల అప్పలస్వామి పనికి కుదిరారు. చాలా బంధుప్రీతి గలవాడు బావ. రక్తసంబంధం అంటే పెలపెలలాడే ప్రేమకలవాడు అన్నయ్య. ఇద్దరూ ముంజేతికి ఎముకలేకుండా యివ్వగలవారే ఉదారబుద్ధికి, ధర్మగుణానికి చెప్పుకు తీరవలసినవాళ్ళు. తుప్పుపట్టి పనికిరాకుండాపోయిన లెక్కలో చూపి ఓ పాతిక సూపర్ క్వాలిటీ రేకులు రేవతీ రామారావుకూ, రామారావుకూ తమ బహుమతిగా అందజేశారు. భార్యాభర్తలిరువురూ ఆ ఆపద్బాంధవులిద్దరికీ శతకోటి నమస్కారాలు చేసి ఆనందంగా తమ స్థలానికి చేరుకున్నారు.

జీవితం బహు చిత్రమైనది. పగలు గడవడంతోనే చీకటి వస్తుంది. అక్కడికి వాళ్ళు చేరుకునే సమయానికి ఆనందానికి మరెక్కడో పనికల్గి వెళ్ళింది. విచారం వీళ్ళదగ్గరుందామని వచ్చింది. కారణం ఏమిటన్నారు వీళ్ళు. చూసుకోండని వాళ్ల స్థలంకేసి చూపించింది విచారం. చూశారు. అక్కడ వాళ్ళు పాతిన యినపస్తంభాలూ వాటిపై కట్టిన ఫ్రేమూ కనబడకపోవడం కళ్ళారా చూశారు. వెధవ ప్రపంచం, దొంగప్రపంచం అని బావురుమంది రేవు. సరే. నువ్విక్కడేవుండు అని విచారాన్ని ఆహ్వానించాడు రావు.

మూడురోజులు విచారం అతిథిగా వున్నాక ఓ ప్రొద్దున్న ఆలోచన రైలు దిగింది. దిగి వెన్నుతట్టింది. వెనక్కి తిరిగి, ఓహో రండిరండని ఆహ్వానించి సంగతి, సందర్భం అడిగితే నాతో రండని చిటికిన వేలందించింది. వాళ్లని తీసుకెళ్ళి రాష్ట్రప్రభుత్వంవారు పడగొట్టిస్తున్న ఓ మ్యూజియం శిధిలందగ్గర విడిచింది. అక్కడ వాళ్ళకి నచ్చినన్ని యినుపబద్ద స్తంభాలు దొరికాయి.


# CORAL & JADE NOVELTY
## 80-35, 159TH ST., JAMAICA N.Y. 11432
## 22KT JEWELRY FROM MADRAS, DELHI & LONDON

BANGLES: GOLD, PEARLS, MEENA
EAR RINGS, PENDANTS RING SET
ALSO SETS IN PRECIOUS STONES
MANGALSUTRAS, VARIETY OF
JHUMKA EAR RINGS AND
**WEDDING SETS**

PRESENT PRICES FROM \$15.70 TO \$19.50 PER GM.

OM PENDANTS WITH LAXMI, DURGA
GANESH, HANUMAN, SAI BABA ETC.
BABY RINGS & CHAINS, GENT'S RINGS
ALL PURPOSE CHAINS, AND MANY
MORE TO CHOOSE FROM

**24 KT BANGLES & CHAINS**

ALL READY TO WEAR JEWELRY

## FASHION JEWELREY SETS (G.P)

WITH RICE SHAPE PEARLS, COLORED CUBIC ZIRCONIA, CRYSTAL SETS
SETS WITH SEMI PRECIOUS STONES & MANY NECKLACE DESIGNS
OVER 100 DIFFERENT KIND OF EAR RINGS TO CHOOSE FROM

OPEN 7 DAYS BY APPOINTMENT ONLY

SHANTA BHAT (718) 591 5154
APPROX. 3 MILES FROM HINDU TEMPLE, FLUSHING.

MAIL ORDERS ACCEPTED.

చెన్నైలో ఇళ్ళు -4-

విచారానికి తాంబూలం యిచ్చి, కరచాలనం చేసి వీడ్కోలు చెప్పి వాళ్ళకి కావల్సినవాటికి ఒక్కటి ఎక్కువకాకుండా సంధాలు తీసుకుని వాళ్ళస్థలానికి వచ్చారు.—వాళ్ళు అక్కడికి వచ్చిచూస్తే ఏముందక్కడ? వాళ్ళ సూపర్ క్వాలిటీ రేకులు అక్కడేవున్నాయి. వాళ్ల స్థలం అక్కడే వుంది. ఎక్కడికీ పోలేదు.

జీవితం అంటే అంతే ; విసుక్కోకుండా అది పెట్టే పరీక్షలకు నిలబడ గలిగితే విజయం తప్పక వరిస్తుంది.

ఈ సారి యిద్దరూ ఒక్క క్షణంకూడా ఆ స్థలాన్ని వదలి వెళ్ళదల్చుకోలేదు. ఒక్కసారి మాత్రం అలా వెళ్ళవల్సివచ్చేసరికి వాళ్ళతో పాటే సామగ్రి అంతా తీసుకువెళ్లారు. మేధావంతమైన యీ ఆలోచనకూడా చక్కని చుక్కకే తట్టింది. ఇనుమడించిన ఉత్సాహంతో గోతులు తవ్వి, స్తంభాలు పాతి, ఫ్రేము బిగించి, వాటిమీద కప్పు అమర్చి, రేకులగోడలు బిగించి నాలుగు రోజులు తిరక్కుండా యింటి రూపానికి తీసుకు వచ్చేశారు. నేను యిచ్చిన పాకేజీపెట్టెలు ఊడదీసి తలుపు రూపానికి మార్చారు ఆ తలుపుకూడ బిగించడంతో యిల్లు పూర్తయింది.

లోపలి అలంకరణకు రంగు రంగుల సినిమా పోస్టర్లు తెచ్చి అతికించారు. అందమైన జమునలూ సుందరమైన వైజయంతిమాలలూ ఆజానుబాహులైన రామారావులూ మగసిరి దొరలైన నాగేశ్వరరావులూ యింకా తత్తిమ్మా భారతీయ చలనచిత్ర ఆకాశంమీద పగలూ రాత్రీ అనక ధగధగలాడే అగ్రశ్రేణి తారలందరూ వీళ్ళ గృహాంతరాళాన్ని స్వర్గ తుల్యంగా మార్చారు. ఇంటికి పదిగజాల దూరంలో నాలుగు రేకుల పాతి రేవతికొరకు స్నానం గది తయారుచేశారు.

ఇల్లు కట్టడం అయిపోయింది. ఇపుడు ఖర్చుల సంగతి చెప్తాను. అంతా పూర్తయేసరికి రామారావుకు తేలిన ఖర్చు పదిహేనురూపాయల ముప్పైఏడుపైసలు. అందులో నూట పదకొండుపైసలు గృహ ప్రవేశానికి అయిన ఖర్చులు. గృహ ప్రవేశం చేయించిన బ్రాహ్మడికిచ్చిన దక్షిణ అది. స్థలం కొనే విషయంలో రామారావు చాలా తెలివైన పనిచేశాడు. ఈ తెలివి కూడా రేవతిదే. ఒక చిన్న బోర్డు వ్రాయించడంతో ఘంటి స్థలం అతనిదయ్యింది. మేకులు కొనేందుకు, షుగరు ఫ్యాక్టరీలో దక్షిణ లిచ్చేందుకు, మ్యూజియం పని గొడ్తున్న పనివాళ్ళలో కొందరికి మామూళ్లు చదివించేందుకు, రవాణా ఖర్చులకీ మిగిలిన పధ్నాలుగురూపాయల యిరవై ఆరుపైసలూ సరిపోయింది.

ఆ రోజుల్లో అంత చవకలో యిల్లుకట్టి రామారావు ఒక రికార్డు సృష్టించాడు. రామారావు యిల్లు కట్టాక అక్కడ వరసన నాలుగు సంవత్సరాలు తిరక్కుండా మూడువందల గడపలు లేచాయి. లేకవెలిశాయి. ఒక చిన్న హనుమంతుడి గుడి కూడా వెలిసింది, ఒక స్తంభంమీద నుండి జాతీయ జెండా ఒకటి ఎగరడం మొదలు పెట్టింది.

పాఠకులెవ్వరేనా వెళ్ళి చూడదల్చుకుంటె చూడచ్చు. ప్రభుత్వం వారు యీ రకం చౌకబారు యిళ్ళని కట్టించే స్కీము తీసుకున్నా తీసుకో వచ్చు. బాగానే వుంటుంది. రామారావు కాదనడు. రామారావు వాళ్లున్న పేటకిప్పుడు జవహర్ నగరని పేరుపెట్టుకున్నారు. ఈ స్థలం జాతీయ గుడిసెల సంఘంవారిది. అతిక్రమించువారు. తీవ్రచర్యలకు గురియగుదురు అని ఒక బోర్డు వుంటుంది అక్కడే.

అన్నట్లు యింతచెప్పేనుగాని రామారావు పరిచయం మీకు చెయ్యనేలేదు కదూ. రామారావు డ్రైవరు. సైకిలురిక్షాకి డ్రైవరు. రిక్షాకి డ్రైవరుండడూ అంటే పోనీ పుల్లరు. సైకిలు రిక్షాపుల్లరు. అంటే రిక్షాలాగువాడు.

ఈ కథ పూర్తిచేసేముందు మరొక్క విషయం చెప్పేగాని బాగుండదు. రామారావు కంటే చౌకగా యిళ్లు కట్టుకున్నవాళ్ళు కలికాలి మధ్య. వాళ్ళ యిళ్లు చెట్లక్రింద, వంతెనల దగ్గర, పేవ్మెంట్లుమీద వున్నాయట.


We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

*With the best compliments of*

**Bank of India**

(A Government of India Undertaking)

**It is the quality of service that makes the difference.**

- **Checking and Savings Accounts (at New York Branch)**
- **Certificates of Deposit including Euro dollar deposits**
- **Remittance Facilities**
- **Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326

# శృంగార తరంగిణి

కిం రు అసి ఓణ అముహీ ధవలా అన్తేసు
సాలిచ్ఛిత్తేసు?!
హరి ఆల మండి అముహీ ణడివ్వ సణవాడిఆ
జాఆ!! (గాథా సప్తశతి)

పచ్చని పంటపొలాలు. తెల్లగా విరగగాచిన వెన్నులు. మంద మందంగా వీచే పిల్లగాలులు.

చిరుగాలికి పైరు కొద్ది కొద్దిగా వంగి అలలు అలలుగా కదులుతూంటే-తెల్లని అంచుగల పచ్చని చీరను గట్టుకొని పరువంతో హొయలు వోతూన్న ట్లుంది సస్యలక్ష్మి.

గువ్వలు గూటికై పరుగెడుతున్నాయి. ఏటికన్నె సముద్రుని కోసమేమో విసవిసా వెళ్ళిపోతూంది. పువ్వుల్లో తుమ్మెదలు తలదాచుకుంటున్నాయి. పల్లె కాపులు పనుల నుంచీ తిరిగి వస్తూన్నారు.

పరమ రమణీయంగా వుంది ప్రకృతి.

ఈ చల్లని సాయంకాలంలో షికారుకు బయల్దేరింది ఓ శ్యామలాంగి చెలికత్తెతో సహా. పొలాల నుంచీ బాటపైకి వాలి అందుబాటులోవున్న వరి కర్రలను ఒకటి రెండు చేతికందుకొని విలాసంగా తిప్పుతూ మాట్లాడుకుంటూ నడుస్తున్నారు.

'ఈ వేళ రాలేదేమే'?

"ఏమోనమ్మా! ఎవరో బంధువులొచ్చారంట. ఆయనకీవేళ కుదరదంట!"

'అయితే మళ్ళీ రాక ఎప్పుడో!'

"వచ్చేవారం"

'అమ్మో! అందాకా!!'

"ఊ! అందాకా ఏముందీ మామూలే మీకు కకవికలూ-మాకు పకపకలూ."

'చాలుపోవే ఎగతాళి' అంటూ చిరుకోపంతో వరి చివురుతో చెలికత్తె బుగ్గపై కొట్టింది. కొట్టింది ఆ ఎదుటివారి బుగ్గపైనైనా కందింది తన బుగ్గే. ఏమిటో ఈ విచిత్రం,!'

అదేకదా మరి శృంగారంలో వున్న రహస్యం.

"అమ్మగారూ! ఆ ఆకాశం చూశారా! ఎంత ఎర్రగా వుందో!"

పొద్దు పొడిచినా గడిచినా "నీపై నా అనురాగం మాత్రం సమానం- అది మారదు" అన్నట్లు సూరీడు తన అరుణారుణ కిరణాలతో ఆకాశాంగన బుగ్గను స్పృశిస్తున్నాడు.

## సంకేతం

ఇంతటి మధురభావాన్ని చూపులతోనే వ్యాఖ్యానిస్తూన్న చెలికత్తె చూపులకు ఆమె లేత సిగ్గుతో తల వంచుకుంది.

ఆమెచూపు అరచేతిపై ప్రాకింది. అక్కడ ఆగింది. ఇందాకటి నుంచీ పట్టుకున్న వరికర్ర వెన్ను- పుప్పొడి చేతిలో రాలింది. ఒకటి రెండు గింజలు కూడా రాలాయి. అది చూడగానే ఆమె వెలవెలబోయింది. వరిపైరువంక చూచింది. విలవిలలాడింది. భోరుమంది. బావురుమంది.

క్షణాల్లో ఈ మార్పేమిటో చెలికత్తెకు మొదట అర్థం కాలేదు.

కళ్ళను రెపరెపలాడించింది. తలనడ్డంగా తిప్పింది. బుగ్గన వేలేసుకుంది. ఊహల పరకలు వేయించింది.

"హమ్మయ్యా! అదా సంగతీ"

చెలికత్తెకిప్పుడర్థమయింది.

ఈ శ్యామలాంగి తన ప్రియుడితో ఊసులాడుకోడానికి ఉరకలేసే ఈ వరిపైరే ఆచ్ఛాదన. ఇప్పుడీ పైరు వెన్నుకొచ్చింది. గింజలుకూడాతయారయ్యాయి. రేపోమాపో ఈ పంటకోస్తారు.

'ఇంక తనకు సంకేతమెక్కడ!!

సరసమెక్కడ!!' అదీ ఆమెబాధ

చెలికత్తె ఆమెనోదార్చింది. "అలాచూడు!!" అంది.

ఆమె మనసులోని ఆశాకిరణాలలాగా- నవనవలాడే నాట్యాంగనలాగా ఏపుగా పెరుగుతూ ఎదిగి దూసుకు వస్తూంది జనుపచేను.

ఆమె ముఖం వికసించింది.

"అయినా ఈ చాటుమాటు సరసాలెన్నాళ్ళని?

పెద్దలతో చెప్పి ప్రేమను పండించుకోరాదూ!" చెలికత్తె సలహా.

'సమయం కలిసిరావాలిగా!' ఆమె బదులు.

ఆ సమయమేమోగానీ— ఈ సమయం కలిసి వచ్చింది. ఆకాశంలో చంద్రుడు తొంగి చూస్తున్నాడు- చల్లని వెన్నెల వెల్లివిరిసింది. కొలనుల్లో కలువలు వికసించాయి. ఆమె మనస్సు కుదుట పడింది. దృష్టి జనుపచేనుపై నిలిచింది.

—మాడుగుల నాగఫణి శర్మ


IATA

**With Best Compliments From**

*"For a fare deal ........" dial*

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"..................

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.**

307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

*For more Information please call:-*
Mr.VIVIAN or
Mr.CHALAPATHI N.RAO
Chairman

Tel : 212-573-9016
212-370-9392
Telex : (ITT) 4941370
(answer back) SKYLINE

The following is the synopsis of the letter regarding "K.V.Rao-Jyothi Rao" award addressed to the President of TFAS.

.... TFAS.

K. V. RAO, M. D.
47-07 BURLING STREET
FLUSHING, N Y. 11355
TELEPHONE 718- 886-4647

May 12, 1986.

Dear President,

Since 1980, myself and my wife, Mrs. Jyothi Rao have been awarding "K.V.Rao-Jyothi Rao" award of $1,500.00 cash value every year to the person who wins Raja Lakshmi Awards (India) or to the person recommended by Raja Lakshmi Foundation, Madras, India. In the past the Raja Lakshmi Awardees were: "Sri Sri ('79), Dr. M. Balamuralikrishna ('80), Dr. V.C. Satyam ('81), Sri N. Venumadhav ('81), Sri Bapu ('82), Dr. Y. Nayudamma ('83), Mrs. T. Suryakumari ('84) and Master U. Srinivas ('85). The awardee was invited to the United States and was presented the K.V. Rao-Jyothi Rao award at a function organized for that purpose. In 1982, Sri Puranam Subrahmanya Sarma received the award on the recommendation of Raja Lakshmi Foundation when Sri Bapu could not come.

It is our earnest desire that TFAS should be the vehicle for presenting these annual awards to the great Telugu person selected by Raja Lakshmi Foundation. The cash money will be sent to you on or before Aug. 14th, the day when Raja Lakshmi Foundation announces the name of the Awardee for that year.

Yours Sincerely,
Sd/- Sd/-
K.V. Rao Jyothi Rao

Raja Lakshmi Foundation, started in 1979 is registered in Madras, India with Rs. 2 lakhs capital and controlled by five Trustees, who seek nominations and review biodata of all the nominees (Telugus living in India or abroad) who are outstanding in their fields. The award is worth RS. 15,000 - Rs. 20,000 and is announced on August 15th and is awarded at a function on November 19th in the same year. THIS YEAR (1986) WINNER IS MR. G.K. REDDY, a well known journalist.

* The Raja Lakshmi Award winner has two years to collect K.V. Rao-Jyothi Rao award in the United States of America.

The Board of Trustees at its meeting has unanimously accepted to present the award under no obligation to TFAS. Congratulations to Dr. K.V. Rao and Dr. Mrs. Jyothi Rao.

LAKSHMI PALACE
HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

WE CARRY:

* GROCERIES
* SAREES
* SMALL ELECTRICAL 110/220 VOLTS APPLIANCES
* JEWELERY & 24 KT. GOLD

VIDEO RENTALS IN HINDI, TAMIL, TELUGU, KANNADA, MALAYALAM, PUNJABI AND BENGALI MOVIES AT ATTRACTIVE RATES.
WE HAVE THE LATEST MOVIES.

STORE HOURS: WEEKDAYS 5-8 P.M. SAT. 12-6 P.M. SUN. 12-5 P.M
(201) 227-3564

CORALS, PEARLS, JADE, CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36, 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

తెలుగుకళా సమితి (న్యూజెర్సీ) వారి 1986 మినీ కథల పోటీలో రు.250/-లు బహుమతి పొందిన కథ (5వ కథ)

# కిటుకు



బులుసు ప్రకాష్

సరస్వతి అని పేరుపెడితే చదువులు రాకపోవచ్చు. పద్మాక్షికి మెల్లకన్నుండ వచ్చు. లలిత అనంటే మొరటుగా వుండొచ్చు. కాని పాతికేళ్ళ సన్నమ్మ నిజంగా సన్నమ్మే! సన్నంగానూ, నాజూకు గానూ వుంటుంది. సన్నమ్మ తండ్రి పౌరాణికుడు. దేవాలయాలలో పురాణ కాలక్షేపం చేస్తూ కాలం వెళ్ళబుచ్చుతూం టాడు.

సన్నమ్మకి తల్లి లేదు. ఏకైక పుత్రిక. తండ్రికి తానే వంటచేసి పెడుతుంది. యుక్తవయస్సులో వున్న కుమార్తెకి పెళ్ళి చేద్దామనే తహతహ ఏ తండ్రికైనా వుం టుంది. అలాగే సన్నమ్మ తండ్రికీని. కాని ఆర్థిక పుష్టి చాలదు. కట్నం మాట దేవుడెరుగు, కనీసం ఒక్కపూటైనా పప్పు అన్నం పెట్టలేనివాడు.

చేత కాలం వెయ్యొచ్చు.

మధ్యాహ్నల వేళ ఇంటి దగ్గర గజేంద్రమోక్షం కథా పద్యాలను సన్నమ్మ భక్తి పారవశ్యంలో చదువుతూంటే ఆ వీథిలో వున్న అమ్మలక్కలందరూ విని తన్మయత్వం చెందేవారు.

కొన్ని వేల సంవత్సరాలు గడిచేక గజేంద్రుణ్ణి విష్ణువు కరుణించినట్టు కాక, కలియుగ కాలమానం ప్రకారం పదిహేనేళ్ళలోనే కనికరించేడు కనకచేలుడు. ఇప్పుడు సన్నమ్మకి నలభై దాటేయి.

మదరాసులో మంచి ఆఫీసరు హోదాలో వున్న 45- 50 ఏళ్ళ మధ్య వయస్కునికి భార్య చనిపోయింది. ఇంట్లో నలలునివంటి పాకశాస్త్ర ప్రవీణుడున్నాడు. అతన్ని పెళ్ళి చేసుకుంటావా అని ఓ మధ్యవర్తి అడిగిందే తడవుగా, సన్నమ్మ అంగీకరించింది. రెండో పెళ్ళివాడు అయితే అయేడు, రెండు పూటలా కడుపునిండా ఇంత అన్నం పడేస్తాడు కదా అని సన్నమ్మ ధీమా. అదే ఆమె జీవిత భీమా!

* * *

ఇప్పుడు సన్నమ్మ మదరాసు నివాసిని. ఆదర్శ గృహిణి. బొజ్జ నిండా బువ్వ. కావలసినప్పుడల్లా టిఫిన్లు. ఇంట్లో కాల్‌గాస్ స్టౌ. ప్రెషర్ కుకర్. రేడియో వీడియో. ఒక్క ఏసీ తప్ప సమస్త ఆధునిక సౌకర్యాలు ఇంట్లో వున్నాయి. రోజూ సాయంత్రం వేళ వాళ్ళాయన స్కూటర్ మీద వాహ్యాళి తీసుకెళతాడు. ఇహ సిని మాలు, ఎగ్జిబిషన్లు, షాపింగ్ - సన్నమ్మ ఎప్పుడు కోరుకుంటే అప్పుడే!

తండ్రి ఏ దేవాలయంలో పురాణం చెప్పినా అంద రితోపాటు తనుకూడా వినేది. పౌరాణిక గాథల్లో సన్నమ్మని అతిగా ఆకట్టుకున్నది గజేంద్ర మోక్షము. "లా వొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యె" అన్న భక్తపోతన్న పద్యం అంటే సన్నమ్మ తన్మయత్వం చెందిపోతుంది. మొరపెట్టగా పెట్టగా, మహావిష్ణువు గజేంద్రుణ్ణి రక్షించినట్టే తనను కూడా రక్షిస్తాడని సన్నమ్మ నమ్మకం. గజేంద్రుడు ఆపదలో వున్నట్టు- సన్నమ్మ ఆపదలో వుందా అంటే - వుంది. తండ్రి చూస్తే ఒక పేద పౌరాణికుడు. నేడో రేపో వృద్ధాప్యం

ఈనాడు సన్నమ్మకి చీకూ చింతా లేదు. తనివి. అన్నింటినీ మించిన తృప్తి. సమాజంలో తనకొక గౌరవ స్థానం. భర్త అండదండలు.

ఇప్పుడు సన్నమ్మ 'సన్న'మ్మ కాదు. 'లావ'మ్మ. మానసిక సౌఖ్యమే అందుక్కారణం. కాటాలో వెయ్య

కుండానే రెండొందల కేజీలుంటుందని ఎవరైనా ఊహించవచ్చు. మిగిలిన శరీరమూ, శీర్షమూ కలిసి పోయేయి. మెడ అస్సలు కనబడ్డం లేదు!

మూడేళ్ళు గడిచేక సన్నమ్మకి చెందిన గ్రామంలోని అమ్మలక్కలు కొందరు రైల్వే సర్క్యులర్ టిక్కెట్స్ తీసుకుని యాత్రలు చేస్తూ మదరాసు చేరుకున్నారు. మన సన్నమ్మ ఎలా వుందో అని తలుపు తట్టేరు.

"నేనే సన్నమ్మని పిన్నీ!" అని సన్నమ్మ స్వయంగా చెప్పేవరకూ అమ్మలక్కలు నమ్మలేకపోయారు.

"అయ్యో! ఎంతలా చిక్కిపోయేవే సన్నమ్మా!" అని ముక్కుల మీద వేళ్ళేసుకున్నారు అమ్మలక్కలు; లావెక్కేవంటే దిష్టి తగుల్తుందనుకుంటుందేమో అని.

సన్నమ్మ వాళ్ళకి తన ఇల్లంతా చూపించింది.

సన్నమ్మకి గల అత్యాధునిక సౌకర్యాలకు ముగ్ధులై పోయేరు అమ్మలక్కలు. వారికి ప్రియాతిప్రియమైన పిండివంటలు-అరిసెలు, మినప సున్నుండలు, జంతికలు, చేగోడీలు, చక్కిలాలు, పాలకాయలు వంటవాడిచేత చేయించింది సన్నమ్మ. "ఎంతదృష్టవంతురాలివే తల్లీ!" అని అమ్మలక్కలు ముచ్చటపడిపోయారు.

"సన్నమ్మా! నువ్వు గజేంద్ర మోక్షం అను నిత్యమూ వినిపిస్తూ, తన్మయత్వం చెందుతూ, మమ్మల్ని భక్తిపారవశ్యంలో ముంచేదానివి. ఏదీ మరొక్క సారి, నీ నోటిద్వారా ఆ కథని మాకు వినిపించవే అమ్మా!" అన్నారు అమ్మలక్కలు.

"నాకిప్పుడు ఆ పురాణాలు చదవడానికి ఓపికా, తీరికా ఎక్కడివర్రా? నన్ను మరి చంపకండి!" అంది సన్నమ్మ ఆవలిస్తూ చిటికెలు వేస్తూ—

అసలు కిటుకు ఏమిటంటే, సన్నమ్మ విపరీతంగా లావెక్కింది. గజేంద్రమోక్షంలోని 'లా వొక్కింతయు లేదు..." అనే పద్యాన్ని ఏ మొహంతో చదువుతుంది?

## స్వాగత గీతి

స్వాగతంబిదె ఆమనీ-కదలిరాగదె ఝుమ్మనీ
వచ్చిన దినవ వర్షము-గూర్చినది ఎద హర్షము

కోకిలమ్మల-మృదులరావము
మావిరెమ్మల - కులుకు భావము
నూత్న వర్షపు - సౌరభాల-వి
నూత్న కాంతులు - దిశల నింపగ //వచ్చి//

లేత చివురులు - వెలసె తరువుల
చూత ఫలములు - వేప పూవులు
జగతి కంతకు - కనుల విందుగ
ప్రగతి బాటలు - వేసి కొనగా //వచ్చి//

మంగళంబిదె - "క్రోధనా"బ్దికి
స్వాగతం నవ - "క్షయా"బ్దికి
సుప్రభాతము - నవ ఉగాదికి
దివ్య తేజము - యువజనాళికి //వచ్చి//

—పి.వి. సీతారామమూర్తి

## మాయా వినోదం - MAGIC
## - శ్రీ బి.వి. పట్టాభిరామ్

### ప్రేతాత్మలను పలికించండి

మెజీషియన్ రూపాయినోటు సైజులో ఉన్న పది తెల్ల కాగితాలను పదిమంది ప్రేక్షకులకు పంచి, ఒక్కొక్కరికీ ఒక్కో పెన్సిలు ఇచ్చి, వారిని తమ తమ స్నేహితుల పేర్లను ఆ కాగితాలపై వ్రాయమంటాడు. వారందరూ ప్రస్తుతం బతికి ఉన్నవారు మాత్రమే అయివుండాలి— కానీ ఎవరో ఒకరిని మాత్రం వారికి తెలిసిన వారిలో చనిపోయిన వారి పేరును వ్రాయ మంటాడు. వారందరూ తమకు ఇష్టమైనవారి పేర్లు వ్రాసి అక్కడున్న ఒక టోపీలో వేస్తారు. మరొకరు వచ్చి వాటిని బాగా కలుపుతారు. యీ సమయంలో మెజీషియన్ ప్రక్కకు తిరిగి ఉంటాడు. లేదా మరొక గదిలోకి వెళతాడు.

తరువాత మెజీషియన్ వచ్చి ఒక్కొక్క కాగితాన్ని తీసుకుని చెవిదగ్గర పెట్టుకుని ఏదో శబ్దం విన్నట్లుగా నటించి, అందులో చనిపోయిన వారి పేరున్న కాగితాన్ని తీసి ప్రేక్షకులకు ఇస్తాడు. ఇందులో వారి చేతి వ్రాతలను కనిపెట్టి చెప్పాడనడానికి అందులో ఏ ఒక్కరితోనూ మెజీషియన్‌కు పరిచయం లేదు. వారిలో మెజీషియన్ అసిస్టెంట్ కూడా ఎవరూ లేరు. పోతే కాగితంమీద ఏమైనా గుర్తులున్నాయా అంటే ఆ కాగితాలన్నీ ముందుగా పరీక్ష కిచ్చినవే. నమ్మకం కుదరకపోతే ప్రేక్షకులే ఎవరి కాగితాలు వాళ్ళు తెచ్చుకోవచ్చు.

మరి ఇంతకీ అసలు రహస్యం ఏమిటి? ఏమీ లేదు. ఒకటే డిజైన్ గల పది పెన్సిళ్ళను సంపాదించి ఒక్కొక్కరికీ ఒక్కోటి ఇవ్వాలి. అందులో ఒక పెన్సిలు మాత్రం కాపీయింగ్ పెన్సిలు. అదిమాత్రం చనిపోయిన వారి పేరు వ్రాసే వ్యక్తికిస్తారు. ఆ పెన్సిలు మిగిలిన పెన్సిళ్ళకంటే నల్లగా రాస్తుంది. ఆ తేడా గమనించడమే ఈ అంశంలోని విశేషం.


WITH BEST COMPLIMENTS FROM

# FLUSHING CARPET CENTER

## (TWO CONVENIENT LOCATIONS)

| 36-51 MAIN STREET<br>FLUSHING, NEWYORK<br>353-5000 | 160-34 NORTHERN BLVD.<br>FLUSHING, NEWYORK<br>353-3400 |
|---|---|

Monday-Friday 9.30a.m.-9.00p.m.
Saturday 9.30a.m.-6.00p.m.
Sunday 11.00 a.m.-5.00 p.m.

FROM STORE TO FLOOR IN JUST ONE DAY

LARGE COMPLETE INVENTORY IN STOCK

BIGELOW, DOWNS, MOHAWK, MASLAND
ARMSTRONG, TARKETT, MANNINGTON, LINOLEUMS
AND MANY OTHER NAME BRANDS

LARGE SELECTION OF NAME BRAND ITEMS
SPECIAL SALE ITEMS EVERY WEEK

WE ACCEPT VISA, MASTER CARD AND AMERICAN EXPRESS CARD

10% REDUCTION WHEN YOU BRING THIS AD.

## Let's Be Healthy!!!

**NEW SICK LEAVE POLICY**

*SICKNESS:* No excuse. We will no longer accept your doctor's statement as proof, as we believe that if you are able to got to the doctor, you are able to come to work.

*LEAVE OF ABSENCE(FOR AN OPERATION):* We are no longer allowing this practice. We wish to discourage any thought that you may have about needing an operation. We believe that as long as you are employed here, you will need all of whatever you have and should not consider having anything removed. We hired you as you are and to have anything removed would certainly make you less than we bargained far.

Too much time is being spent in the Rest Room in alphabetical order. For instance, those whose names begin with 'A' will go from 8 a.m. to 8:05a.m. 'B' will go from 8:05 to 8:10 a.m. and so on. If you are unable to go at your time, it will be necessary to wait until the day when your turn comes again.

*DEATH (OTHER THAN YOUR OWN):* This is no excuse. There is nothing you can do for them, and we are sure that someone else in a lesser position can attend to the arrangements. However, if the funeral can be held in late afternoon, we will be glad to let you off one hour early, provided that your share of work is ahead enough to keep the job going in your absence.

*DEATH(YOUR OWN):* This will be accepted as an excuse, but we would like a <u>two-week</u> notice, as we feel it is your duty to teach someone else your job.

ఆంధ్రజ్యోతి వారపత్రిక తెలుగు కళా సమితి తరఫున నిర్వహిస్తున్న వ్యంగ్య చిత్రముల పోటీలో బహుమతి పొందిన చిత్రములు.

ఈ పోటీ నిర్వహిస్తున్నందుకు ఆంధ్రజ్యోతి అధిపాన వర్గానికి, సంపాదకులు శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మ గారికి తె.క.స. కృతజ్ఞతలు.








# INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

## INDIA BAZAAR

**NEW YORK**
42-65 Main St., Flushing, N.Y. 11355
**(718) 358-5252**
OPEN 7 days 10:00 AM to 7:30 PM

**NEW JERSEY**
170 South Main St., Metuchen, N.J. 08840
**(201) 549-8444**
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
**(201) 653-8116**
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

## GANESH GROCERIES

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
**(718) 458-7100**
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
**(718) 961-9311**
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

***COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS***

**Mail orders shipped everyday by UPS/cod**

# GANESH GROCERIES

Youth Forum

## ANSWERS TO TELUGU JYOTHI'S 20 QUESTIONS (from P. 7.)

1. Priarie, capital of South Dakota, is considered as the geometrical center of North America.
2. Salina, a city in Kansas, is considered as the geometrical center of continental USA.
3. Believe it or not, it is true ! Wilmington, DE, has such law passed recently after a pet owner accidentally released some of his pet snake
4. Again Wilmington, DE !
5. Pittsburgh, PA. From such a glorious past, now the steel industry in USA is facing bankruptcy !
6. If you have said Havana (Cuba), you are wrong. In fact Tampa, FL is said to produce more "Havana" cigars than Cuba itself !
7. Oakridge, TN
8. Charleston, WV (not SC) boasts itself of having nearly half-mile long city block.
9. The three big cities in MN state are Minneapolis, St Paul & Duluth.
10. St Louis, 1904.
11. You guessed it right !' It's Chicago.
12. Philadelphia, PA not only has the mint but also supplies all the necessary dyes when special coins and medals etc are to be printed.
13. Between Boston and New York. As it is, the 'Eastern Corridor' is heavily travelled; and in that as well as on national basis, the air traffic between Boston and New York is the heaviest.
14. Buffalo (NY) and Miami (FL).
15. Did you think of Washington ? you're wrong. Trenton, capital of New Jersey, is the closest.
16. Dayton, Ohio, where Wright brothers were born.
17. Hell's Half acre is in Waltman, WY, and "hell's Kitchen" is in New York. It is a restaurant !
18. Denver is about a mile above sea level. Dynasty is the soap opera.
19. Cleveland !
20. Crystal City, TX. To honor the crop, the city built a statue of Popay

Well, how did you fare ? If you got 20 out of 20 correct, you are more than a genius ! Above 15, is a genius; above 10 is superb; above 7 is 'more than average'; above 5 is average; below 5 is first generation avg!

---

## PROBLEM OF THE MONTH

Q : Name three words with vowels in correct order.

Answer in next month Telugu Jyothi

---

Answer to "Problem of the month" of Sept issue(Page 19) of Telugu Jyothi

Q : A 6½' tribal ceremonilal spear has to be sent by US postal service, which limits any side of any package to a maximum of 4'. How can you send the same without breaking it ?

A : Simple; take a 4' cube like box and the spear will fit it diognally. The available diagnal length will be the root of totals of each side of the cube (which in this case is : square root of $\{4^2+4^2+4^2\}$ which will be about 7').

---

**వంశీ వార్తలు**: 1985లో ప్రకటించిన విధమ్ముగా, 1986లో కూడా యీ క్రింది బహుమతులు ఇవ్వడానికి వంశీ సంస్థ నిశ్చయించింది. ఆయా రంగాలలో (ప్రవాసాంధ్రులలో) ప్రసిద్ధి పొందిన వారి నుండి "Nominations" కావాలని వంశీ రామరాజు గారు ( Vamsee Art Theaters, 2-1-527/5, Nallakunta, Hyderabad-500044) కోరుతున్నారు.
1. ఘంటసాల అవార్డు (శాస్త్రీయ/జానపద/లలిత సంగీతం); 2. రాయప్రోలు సుబ్బారావు అవార్డు (ఉత్తమ గేయరచయితకు);
3. మాదిరెడ్డి సులోచన అవార్డు (నవల/కథా రచయిత); 4. బళ్ళారి రాఘవ అవార్డు (నాటక దర్శకుడు/నట, నటకుడు/రచయిత)
5. రేడియో అన్నయ్య న్యాపతి రాఘవరావు అవార్డు (రేడియో ప్రోగ్రాము నిర్వాహకుడు/రాలు); 6. వేదాంతం సత్యనారాయణ శర్మ అవార్డు (శాస్త్రీయ నృత్య దర్శకురాలు/కళాకారిణి) 7. వంశీ [illegible] (ఉత్తమ పత్రిక); 8. వంశీ అవార్డు ఉత్తర అమెరికా సమ్మేళన నిర్వాహకులు; 9. [illegible]

# WE GO HOME EVERY DAY.

When you want to go home to India you naturally think of Air-India. We go home every day. We depart every night from New York to London and India. We have the fastest flights, too.

What's more, you'll feel at home the moment you board an Air-India flight. We have Indian flight attendants. We have four channels of Indian music. We provide you with the latest Indian movies. And we offer you the authenticity of vegetarian and non-vegetarian Indian cuisine. And western cuisine, too.

There's no place like home. And no airline like Air-India.
Come home with us. We're your airline.




एअर-इंडिया
**AIR-INDIA**
**WE'RE YOUR AIRLINE**
For arrival and departure information 718-632-0100
TOLL FREE RESERVATIONS
Continental U.S. 800-223-7776; New York City 212-751-6200 • For Reservation Cancellations-212-751-8398